25.10.1996 శుక్రవారం 12 పేజీలు సంపుటి:68 సంచిక:43 విడిప్రతి రూ.2.00లు Phone: 27354 Regd. No. HNL 18

జమీన్ రైతు

స్థాపకుడు: నెల్లూరు వెంకట్రామానాయుడు జీవప్రదాత: నెల్లూరు శ్రీరామమూర్తి

25 నిండు ప్రాణాలు జలసమాధి; 50 వేల మందికి నిరాశ్రయం!

నెల్లూరు నీట మునిగింది!

ఏటా తుఫాన్ గాలులతో నెల్లూరు జిల్లాను దావు దెబ్బ కొట్టి వినోదించే ప్రకృతి – ఈసారి వైరైటీగా వుంటుందని కాబోలు వరదల కొరడాతో



రైలు పట్టాల క్రిందుగా, నిండుగా ఉరవళ్లు త్రొక్కుతూ పరవళ్లుగా సాగుతున్న పెన్నానదీ ప్రవాహం!

ఉదయగిరిలో వెల్లువలే ఊహించలేని విచిత్రం!

వీపు ఛెళ్లు మన్పించింది. మరీ కొత్త దనం కోరుకొని జిల్లాను వదిలేసి వెంకటగిరి, ఉదయగిరి, ఆత్మకూరు వంటి మెట్ట తాలూకాలలో విలయ తాండవం చేసింది. లేకుంటే ఉదయగిరిలో వరద లేమిటి? ఆత్మకూరులో నీటి దావు లేమిటి?

బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం ఫలితంగా 13తేది చిరు జల్లులతో మొదలైంది వాన. గూడూరు ప్రాంతంలో ఆరోజు చినుకులు పడ్డాయి. ఆ ప్రక్క రోజుకి వాన ఉధృతి పెరిగింది. 18తేది వరకు విరుదలే లేదు. ఆ నాలుగు దినాలూ జిల్లాలో ఎక్కడా సూర్యుడు కన్పడలేదు. ఆకాశానికి చిల్లులు పడినట్లు కురుస్తూనే వుంది వాన. అప్పటికి అల్పపీడనం బంగాళాఖాతం దాటి, వద్దు ఎక్కి, రాయలసీమ వైపు ప్రయాణం కట్టింది. దానితో 18తేది రాత్రి ప్రారంభమైంది జల బీభత్సం. అసుర సైన్యమేదో ఆకాశంలో మొహరించి మబ్బుల్లో నుంచి నీళ్లు తీసి కుండలతో క్రుమ్మరించినట్లు తయారైంది పరిస్థితి. అది వాన కాదు – కుంభ వృష్టి కాదు – దీన్ని వర్ణించడానికి ఏదైనా కొత్త పదం వెతకాల్సిందే. ఉదయగిరిలో ఆ ఒక్క రోజు 502 మి.మీటర్ల వాన పడింది. ఇది 20 పదున్లకు సమానం. సీతారామ పురం, వరికుంటపాడు, దుత్తలూరు, మర్రిపాడు, వింజమూరు, వెంకటగిరి, కొండాపురం, కొడవలూరు, తోటపల్లి గూడూరు తదితర మండలాలలో 8 నుంచి 17 పదున్ల వాన పడింది. నెల్లూరే నీటిలో మునిగి పోతున్నదా అన్పించేంత ఉధృతి! ఎటుచూసినా నీళ్లే.

దీనికి తోడు కడపలోనూ జలపాతాల వలె వాన ధారలు కట్టి నింగి నుంచి నేలపైకి పొర్లడంతో వాగులు, వంకలు ఉగ్రరూపం ధరించాయి. ఐదారేళ్ల కొకతూరి తప్ప నీటి చెమ్మ ఎరుగని వాగులు కూడా గంగమ్మ తల్లిని వాటేసు కోవడంతో జిల్లాలో జనం బ్రతుకు చిందర వందరై పోయింది. ఆ వాగుల వురవడి చూస్తుంటే ఎర్రటి కొండ చిలువలేవో బుసలు కొడుతూ, వళ్లు మెలికలు త్రిప్పుతూ వూళ్లపైకి దండెత్తి వచ్చేస్తున్నాయేమో నన్నంత భీతి కల్పింది. పెన్న, స్వర్ణముఖి, కాళంగి, కండ్లేరు, కైవల్య, బొగ్గేరు, తదితర నదులన్నీ ఒడ్లు ఒరుసుకొని పారాయి. పాపం అవి మాత్రం ఏమి చేస్తాయి? ఎంత వురవడితో, వేగంతో నీళ్లన్నింటినీ మోసుకొని సముద్రం ఒడిలో చేర్చినా – ఆ అలుపు తీరక ముందే పైనుంచి అంతకు అంత నీరు తమలోకి వచ్చి పడుతుండడంతో వాటికి విరామమే దొరకలేదు. పెన్నమ్మ తల్లికి మరీ భారం జాస్తి; వారం నుంచి డే అండ్ నైట్ వర్క్ చేస్తూనే వున్నా వరద ఏ మాత్రం ఉపశమించడం లేదు. ఈ రోజు కూడా నెల్లూరు ఆనకట్ట దగ్గర 17 అడుగుల లోతున నీరు పారుతూంది. ఉప్పు చప్పరించి, చప్పరించి వెగటెక్కి పోయిన సముద్రుడికి తియ్యటి గంగా జలం తనివితీరా త్రాగే అవకాశం దొరికింది సారి!

జిల్లాలోని చిన్న పెద్ద వాగులు, వంకలు, నదులు, కాలువలు అన్నీ కూడబలుక్కొని ఒకేసారి పొంగి పొర్లితే ఆ తాకిడికి దూరేవి ఎంత తల్లడిల్లి పోతుందో వేరే చెప్పాలా? నింగి దేముడు

కొరవ 8 పేజీలో

నూటయాభై ఏళ్లలో పెన్నమ్మ ఉగ్రరూపం దాల్చింది పదమూడుసార్లే!

పెన్నా నదికి చరిత్రలో ఎప్పుడూరాని వరద వచ్చిందని దిన పత్రికలు వూదర బెడుతున్నాయి; చరిత్ర పట్ల కనీస పరిజ్ఞానం లేని వార్తలివి. పెన్నా నదికి ఇట్లా ఉగ్రరూపం ధరించడం తరచూ అలవాటే; పైగా ఇది పెద్ద వరద కూడా కాదు.

పెన్నా నది వరద మట్టం లెక్కలు 1852 నాటి నుంచి లభ్యమౌతున్నాయి. ఇంచు మించు ఈ నూట యాభై ఏళ్లలో 13 సార్లు పెన్నకు ఉధృతమైన వరదలు వచ్చాయి. వాటిలో అత్యధిక వరద మట్టం 1882 సంవత్సరంలో వచ్చింది. అప్పుడు పెన్న ఆనకట్టపైన 28.3 అడుగుల లోతులో నీళ్లు పారాయి. ఒకే ఒక రోజు 6 లక్షలా 15 వేల 602 క్యూసెక్కుల నీరు ఆనకట్ట దాటి సముద్రంలో కలిసింది. చరిత్రలో అదే అతి పెద్ద వరద. ఆ జల ప్రళయం చూసిన వారు ఇప్పుడెవ్వరూ బ్రతికి లేరు. అప్పటి వార్తలు, ఫోటోలు కూడా లభ్యం కావడం లేదు. అప్పట్లో నెల్లూరు జనాభా ఏ పది, పదిహేను వేలు మాత్రమే వుండి వుంటుంది. కాని అప్పటికే రంగడి గుడి, కలెక్టరాఫీసు వంటివి వున్నాయి

కొరవ 7 పేజీలో



కాలువలు, పొలాలు, రోడ్లు అనే తేడా లేకుండా జల తివాచీ పరచినట్లుగా కన్పిస్తున్న వరద దృశ్యం – కాకుపల్లె వద్ద పరిస్థితి ఇదీ!



సముద్రంలో తెప్పలవలె, వరద నీటిలో [illegible] తేలియాడుతున్న పేదల గుడిసెలు; జిల్లాలో ఎక్కడకు పోయినా ఇదే దృశ్యం!

ఎల్ఐసి సైతం మోసగాళ్ల జాబితాలో చేరిపోయింది!

షేర్ మార్కెట్‌ను ఒక జూదకేంద్రంగా భావించడంలో కేంద్ర ప్రభుత్వసంస్థలూ పోటీ పడుతున్నాయా అన్పిస్తున్నది. జనాన్ని నిలువునా ముంచి, తమ లాభం పెంచుకోవడానికి ఆ సంస్థలు ఏ మాత్రం వెనుకాడడం లేదు. ఇప్పటికే మోసగాళ్ళయిన బ్రోకర్లు, దురాశ పరుల్తైన విదేశీ సంస్థాగత ఇన్వెస్టర్ల లాభ క్రీడా వినోదానికి సిగం చచ్చి వున్న షేర్ మార్కెట్‌ను ఎల్ఐసి, జిఐసి, ప్రభుత్వ రంగ బ్యాంకులు కలిసి తతిమా సగం వూపిరి తీసేస్తున్నాయి.

షేర్ల ధరల ఒడిదుడుకులు తగ్గించడానికే ఈ సంస్థలు, బ్యాంకులు పెద్ద ఎత్తున రంగ ప్రవేశం చేస్తున్నట్లు ప్రచారం చేశారు. కొద్ది కొద్దిగా కొనుగోళ్లు చేశారు. అది చూసి అమాయక ఇన్వెస్టర్లు కొన్ని ప్రధాన కంపెనీల షేర్లు ఎగబడి కొన్నారు. బుధవారం (23 తేది) రోజు ఒక దశలో షేర్లు కొంటామనే వారు తప్ప, అమ్ముతామని ముందుకు వచ్చే వారు లేరు. ఆ ఉద్రిక్తతను బాగా కొనసాగించి, బేస్తవారం (24 తేది) మధ్యాహ్నానికి వున్నట్లుండి ఈ సంస్థలు విపరీతంగా అమ్మకాలు జరిపి మార్కెట్‌ను చావుదెబ్బ తీశాయి.

వీరి మోసం వల్ల 12 గంటలకు రూ.239 వుండిన స్టేట్ బ్యాంకు షేర్ ధర రెండు గంటల సమయానికి రూ.222 లకు పడిపోయింది. రిలయన్స్ షేర్ రూ.222ల నుంచి రూ.208లకు దిగజారింది. ఈ లావాదేవీల్లో వీరికి కొన్ని కోట్ల రూపాయల లాభం వచ్చింది. ఇది పచ్చి మోసం. ఎల్ఐసి వంటి సంస్థలు చేయదగిన పని కాదిది.

పెట్రోలు ధరలు మళ్లీ పెరుగుతాయి

దేశంలో మళ్లీ పెట్రోలు ధరలు పెంచక తప్పని పరిస్థితి ఏర్పడు తూంది. ప్రపంచంలోని అన్ని దేశాలలో ఈ నెలలో పెట్రోలు ధరలు పెరిగాయి.

షేర్ కాలం

✦

డాక్టర్ ఎ. దుర్గాప్రసాద్

కేంద్ర ప్రభుత్వం నిర్వహించే ఆయిల్ పూల్ అకౌంట్‌లో రూ.113 వేల కోట్ల లోటు ఏర్పడింది. భారత్ పెట్రోలియం, హిందుస్థాన్ పెట్రోలియం కంపెనీలు రిఫైనరీలకు రెండు వేల కోట్ల రూపాయల వరకు బాకీ పడ్డాయి. ఈ భారం భరించడం చిరంజీవం వేల్ల కాదు. డిసెంబరు లోపల పెట్రోలుకు రూ.3లు; డీసల్‌కు ఒక్క రూపాయి; గ్యాస్ సిలిండర్‌కు రూ.25లు ధర పెంచక తప్పదు.

వడ్డీరేట్లు పెద్దగా తగ్గవు

బ్యాంకుల వడ్డీరేట్లు రెండు శాతం వరకు తగ్గే అవకాశం వుందని చెప్తున్న మాట విశ్వసించ దగింది కాదు. ఒక్క బ్యాంక్ ఆఫ్ బరోడా, కార్పొరేషన్ బ్యాంకులు మాత్రమే వడ్డీరేటు 1 శాతం తగ్గించడానికి ఒప్పుకున్నాయి. తక్కిన వారు అందుకు అంగీకరించ లేదు.

బ్యాంకులు రాని బాకీలను తగ్గించు కోవాలని రిజర్వు బ్యాంకు ఎన్ని హెచ్చరికలు చేస్తున్నా బ్యాంకులు పట్టించు కోవడం లేదు. అప్పులు వసూలు చేయడం వారి వల్ల కావడం లేదు. పై నుంచి మరీ ఎక్కువగా వత్తిడి వచ్చినప్పుడు అప్పు ఎగేసిన వారికే కొత్త అప్పులిచ్చి, దానితో పాత బాకీ జమ చేసి, లెక్కల్లో మతలబులు చేస్తున్నారు.

ఇండియన్ బ్యాంకుకు భారీ నష్టం

విచ్చలవిడిగా అప్పులిచ్చి

కొరవ 11 పేజీలో

ప్రపంచ బ్యాంకుతో చంద్రబాబు పడిన శ్రమ దండగైంది!

ఆంధ్ర ప్రదేశ్‌లో వివిధ ప్రాజెక్టులు చేపట్టడానికి ప్రపంచ బ్యాంకు నుంచి 10 వేల కోట్ల రూపాయలు అప్పు పొందాలని ముఖ్య మంత్రి చేసిన ప్రయత్నం విఫలమైంది. పాపం చంద్ర బాబు చాలా గొప్పగా కష్టపడ్డారు. ప్రపంచ బ్యాంకు అధ్యక్షుడిని ఢిల్లీలోని ఎపి భవన్‌కు ఆహ్వానించి; రాచ మర్యాదలు చేసి; కంప్యూటర్‌లో రకరకాల పోషణలు చూపి; రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని తానెంతో అద్భుతంగా మార్చి వేసినట్లు భ్రమ కల్పించి - ఆ తర్వాత రెండు చేతులూ చాచి, అయ్యా ధర్మం అని అడిగారు ముఖ్యమంత్రి. తన డెయిరీ ప్రాజెక్టుకు లోను తీసుకొన్నంత సులభంగా ప్రపంచ బ్యాంకు నుంచి పదివేల కోట్లు కొట్టేయ గలనని గాలిమేడలు కట్టారాయన. ఆ అధ్యక్షుడి దెంత కఠిన హృదయమో తెలియదు కాని - చంద్రబాబు అంతగా గొంతు చించుకొని ధర్మం బాబూ అని అరిచినా - అర డాలరు కూడా ఇచ్చేది లేదు పొమ్మని ముఖాన చెప్పేసి చల్లగా జారుకున్నారు. రెండు రోజుల పాటు డైన పత్రికలలో పదివేల కోట్ల మొత్తం వార్తలు జనాన్ని వూరించాయి.

ప్రపంచ బ్యాంకు నుంచి అప్పులు పొందడం చంద్ర బాబు అనుకున్నంత సులభం కాదు. వారి నుంచి అప్పు కావాలంటే - వ్యవసాయ సబ్సిడీలు, కిలో రెండు రూపాయల బియ్యం పథకాలు రద్దు చేయాలి. బడ్జెట్‌లో లోటు పూడేటట్లు పన్నులు విధించాలి. విద్యుత్ బోర్డుల మొత్తం

పదివేల కోట్ల బూరగ వూది ప్రజలను మభ్య పెట్టజూచారు!

పెట్టుబడి మీద కనీసం 3 శాతం లాభం ఆర్జిస్తున్నట్లు చూపించాలి. అది జరగాలంటే విద్యుత్ రేట్లు ఇంకా పెంచాలి. ఇన్ని చేసినా అప్పులు కేంద్ర ప్రభుత్వ హామీతో, కేంద్రం ద్వారా ఇస్తారు తప్ప నేరుగా రాష్ట్ర ప్రభుత్వాలతో లావాదేవీలు నడపరు. ఈ సూక్ష్మం తెలియక చంద్ర బాబు అంత ప్రయాస పడ్డారు పాపం!

గర్భిణీ దశలో చక్కెర వ్యాధి తల్లికి, బిడ్డకు ప్రమాదమే!

మధుమేహం అంటే రక్తంలో మామూలు కంటే గ్లూకోజ్ శాతం అధికంగా వుండడం. ఈ చక్కెర వ్యాధి సోకినవారు ఎక్కువ సార్లు మూత్రం విసర్జించ వలసి వస్తుంది. ఈ వ్యాధికి కారణం - మధుమేహ గ్రంధి (పాంక్రియాస్) లోని బెటాసెల్స్ ఇన్సులిన్ ఉత్పత్తి చేసే ప్రక్రియ ఒడిదుడుకులకు లోను కావడం; రక్తంలో గ్లూకోజు పరిమాణాన్ని నియంత్రించడానికి ఈ బెటాసెల్స్ సహజ సిద్ధంగా ఇన్సులిన్‌ను ఉత్పత్తి చేస్తుంటాయి. అవి ఆ పని మానేసినప్పుడు శరీరం లోపల ఇన్సులిన్ ఎక్కువ కావడం లేదా

కడుపులోనే శిశు మరణం, అబార్షన్‌లు, ఫిట్స్ వచ్చే ప్రమాదం తల్లికి -

తక్కువ కావడం జరుగు తుంటుంది. దాన్నే షుగర్ వ్యాధి అంటారు.

గర్భిణీ స్త్రీలలో ఈ షుగర్ వ్యాధి తరచుగా వస్తుంటుంది. గర్భం ధరించినప్పుడు స్త్రీ శరీరంలో చాలా మార్పులు జరుగుతుంటాయి. రక్తంలో గ్లూకోజ్‌ను అదుపులో వుంచేందుకు ఇన్సులిన్ అవసరం చాలా అధికంగా ఏర్పడుతుంది. ఆ సమయంలో మధుమేహ గ్రంధి సక్రమంగా పనిచేయకుంటే గర్భిణీ స్త్రీకి ఈ వ్యాధి సోకుతుంది.

గర్భిణీ స్త్రీలలో ఈ వ్యాధి రెండు రకాలుగా వచ్చేందుకు అవకాశం వుంది. గర్భం ధరించక ముందే చక్కెర వ్యాధి వుండి, అదుపు తప్పడం; లేదా, గర్భం ధరించినప్పుడు మాత్రమే వ్యాధి సోకడం.

మొదటి పరిస్థితులలో ఇన్సులిన్ ఆధారిత డయాబెటిస్, ఇన్సులిన్‌తో సంబంధం లేని డయాబెటిస్‌లని రెండు రకాలుగా వుంటుంది ఈ వ్యాధి! ఇన్సులిన్ ఆధారిత వ్యాధి వచ్చినవారు ప్రతిరోజు క్రమం తప్పకుండా ఇన్సులిన్ ఇంజక్షన్ తీసుకోవాలి; రెండవ రకం వ్యాధి సోకిన వారు మాత్రలతో అదుపు చేసుకోవచ్చు. గర్భం ధరించినప్పుడు మాత్రం వీరు కూడా ఇన్సులిన్ ఇంజక్షన్ తీసుకోవాలి.

గర్భధారణ సమయంలో మధుమేహ వ్యాధి

దీన్ని జిడిఎం - జెస్టేషనల్ డయాబెటిస్ మెల్లిటు - అంటారు. ఇది కేవలం గర్భం ధరించినప్పుడు మాత్రమే వస్తుంది. 85 నుండి 90 శాతం మందిలో ప్రసవం తర్వాత దానంతటదే పోతుంది. చాలా కొద్ది మందిలో మాత్రం ప్రసవం తర్వాత కూడా నిల్చి పోతుంది.

గర్భం ధరించి వున్న సమయంలో ప్రతి స్త్రీ చక్కెర వ్యాధి పరీక్ష చేయించుకొని, తగిన చికిత్స చేయించు కోవడం అవసరం. లేకుంటే రక్తంలో గ్లూకోజ్, ఫ్రీ ఫ్యాటీ యాసిడ్స్ (ఎఫ్ఎఫ్ఎ) కెటోన్ బాడీస్ పెరిగిపోయి గర్భంలోని శిశువుపై విష ప్రభావం చూపుతాయి. ఒక్కొక్కసారి గర్భంలోనే శిశు మరణాలు, అబార్షన్‌లు జరిగే ప్రమాదం వుంది. శిశువుకు అంగవైకల్యమూ సంభవమే!

నేషనల్ డయాబెటిస్ డేటా గ్రూప్ అనే అమెరికన్ సంస్థ నిర్ణయించిన ప్రమాణాల ప్రకారం రక్తంలో 120 మిల్లీగ్రాముల కంటే అధికంగా గ్లూకోజ్ కలిగిన ప్రతి గర్భిణీ స్త్రీ ఓరల్ గ్లూకోజ్ టాలరెన్స్ [illegible]యించుకోవాలి!

వ్యాధిసోకే ప్రమాదం కల్గిన స్త్రీలు వీరూ!

ఈ క్రింది పరిస్థితులలో ఆ పరీక్ష అవసరం అధికంగా వుంటుంది.

1. తమ వంశంలో లేదా సమీప బంధువులలో చక్కెర వ్యాధి కలిగిన స్త్రీలు.
2. తొలి కాన్పులో అధిక బరువు కల్గిన శిశువుకు జన్మనిచ్చిన వారు.
3. తరచు అబార్షన్‌లకు గురైన స్త్రీలు.
4. అంగవైకల్యం కల్గిన శిశువును ప్రసవించిన వారు.
5. అధిక శరీర బరువు కలిగిన వారు.
6. మూత్రంలో గ్లూకోజ్ శాతం ఎక్కువగా కల్గిన స్త్రీలు.
7. 25 సంవత్సరాల వయస్సు తర్వాత గర్భం ధరించిన వారు.

గర్భిణీ స్త్రీల రక్తంలో గ్లూకోజ్ 90 నుండి 120 మిల్లీగ్రాముల మధ్య వుండాలి. చక్కెర వ్యాధితో పాటు, రక్తపోటు, గుండెజబ్బు, మూత్రపిండాల సమస్యల వంటివి కూడా కలిసి వుంటే గర్భం ధరించడం లేదా గర్భం కొనసాగించడం చాలా ప్రమాదకరం.

డాక్టర్ సలహాలు

డాక్టర్ వై. రాము
రామకృష్ణ డయబెటిస్ సెంటర్
రాఘవ సినికాంప్లెక్స్ రోడ్,
నెల్లూరు

చక్కెర వ్యాధి వల్ల గర్భిణీ స్త్రీకి జరిగే ప్రమాదాలు

చక్కెర వ్యాధి వున్న గర్భిణీ స్త్రీలలో పాలి హైడ్రోమ్నియాస్ అనే సమస్య ఉత్పన్నమై - గర్భ సంచిలో అధిక పరిమాణంలో నీరు చేరుతుంది. తరచుగా అబార్షన్‌లు జరుగుతాయి. గర్భంలోనే శిశు మరణాలు సంభవిస్తాయి. రక్తపోటు, మూత్రపిండాల వ్యాధి, ఫిట్స్ వస్తాయి. బిడ్డ పూర్తిగా పెరగక ముందే ప్రసవం జరిగిపోయే ప్రమాదం ఏర్పడుతుంది. శిశువు బరువు అధికంగా వుండి, ప్రసవంలో ఇబ్బందులు ఏర్పడుతాయి. దీన్ని మాక్రోసోమియా అంటారు. సిజేరియన్ ఆపరేషన్ అవసరం ఏర్పడుతుంది. ఆపరేషన్ చేసిన దగ్గర గాయం త్వరగా మానకుండా ఇబ్బంది పెడుతుంది.

శిశువుకు సమస్యలు

తల్లికి సోకే చక్కెర వ్యాధి వల్ల కడుపులోని శిశువుకూ చాలా సమస్యలు ఏర్పడుతాయి. హైడ్రో సెఫాలస్ (మెదడులో నీరు చేరడం); అనెన్ సెఫాలస్ (మెదడు సక్రమంగా పెరగక పోవడం) స్పైన్ బిఫిడియా (వెన్ను పూసలో లోపం) వీటిలో ముఖ్యమైన సమస్యలు. వీటివల్ల బిడ్డకు కడుపులోనే అంగవైకల్యం ఏర్పడుతుంది.

వూపిరి తిత్తులు సక్రమంగా ఏర్పడక బిడ్డ కడుపులోనే చనిపోయే ప్రమాదం వుంది. పుట్టగానే పచ్చ కామెర్ల వ్యాధి సోకవచ్చు. రక్తంలో గ్లూకోజు తక్కువగా వుండడం వల్ల శిశువు బలహీనంగా వుంటాడు.

ఆహార నియమాలు చాలా అవసరం

మధుమేహం కల్గిన స్త్రీలు ఆహార నియమాలు పాటిస్తే చాలా వరకు సమస్యలు తగ్గుతాయి. ఆహార నియమం అంటే అన్నం తినకుండా ఉండడం కాదు. పస్తు వుంటే బిడ్డకు, తల్లికి కూడా ప్రమాదమే!

గర్భిణీ స్త్రీలు మామూలు కంటే 300 కేలరీల అదనపు ఆహారం తీసుకోవాలి. అధిక ప్రొటీన్లు కల్గిన మినుములు, శనగలు, పెసలు, బఠాణీ గుగిళ్లు, కోడిగ్రుడ్లు, మాంస పదార్థాలు తీసుకోవడం మంచిది. పీచు పదార్థం కలిగిన ఆకుకూరలు, కాయగూరలు మధుమేహ వ్యాధినేకాక, రక్తంలో కొలస్టాల్ పెరగకుండా అదుపు చేస్తాయి. రక్తపోటు, మూత్రపిండాల జబ్బు కల్గిన వారు ఉప్పు, కొవ్వు పదార్థాలు తగ్గించు కోవాలి. ఆహారాన్ని ఒకేసారి కాకుండా, పలుమార్లు కొద్దికొద్ది మోతాదులో అరగిస్తే క్షేమం. డాక్టర్ సలహాతో ఆహార నియమాలు పాటించాలి.

గర్భిణీ స్త్రీ బరువు అదుపులో వుండాలి!

గర్భిణీ స్త్రీలు వారానికి 300 నుంచి 400 గ్రాముల వరకు బరువు పెరుగుతారు. బిడ్డను ప్రసవించే సమయానికి బరువు 10 నుంచి 12 కిలోల వరకు అధికమౌతుంది. అంత కంటే అధిక శరీర బరువు పెరిగి, గర్భధారణ సమయంలో చక్కెర వ్యాధి సోకితే ప్రసవం తర్వాత కూడా అది నిల్చిపోయే ప్రమాదం వుంది.

తీసుకోవలసిన జాగ్రత్తలు

గర్భానికి ముందే చక్కెర వ్యాధి వున్న స్త్రీలు ప్రతి రోజూ మూత్ర పరీక్ష వారానికి రెండు సార్లు రక్త పరీక్ష చేయించు కోవాలి. ఇన్సులిన్ క్రమం తప్పకుండా తీసుకోవాలి. గర్భం తర్వాత

మెదడుకు హాని, వెన్నుపూస లోపం, వూపిరితిత్తులకు ప్రమాదం - శిశువుకి!

చక్కెర వ్యాధి వచ్చిన వారు డాక్టర్ సలహాతో ఇన్సులిన్ తీసుకోవాలి. శరీర బరువును అదుపులో వుంచుకోవాలి. ప్రసవం తర్వాత 6 వారాలకు రక్త పరీక్ష జరిపించాలి. చక్కెర వ్యాధి నిపుణుల సలహాలు తీసుకొని జాగ్రత్త పడితే గర్భిణీ స్త్రీలకు, వారి శిశువులకు క్షేమం.

జల విధ్వంసం కాదు - మానవ నైచ్యమే కారణం!

అనంతపురం, కడప, నెల్లూరు, ప్రకాశం జిల్లాలలో వరదలు సృష్టించిన బీభత్సానికి లక్షలాది మంది జనం అల్లాడి పోయారు; తల్లడిల్లి పోయారు. కొన్ని వేల చెరువులు తెగాయి; వందల కోట్ల రూపాయల నష్టం ఏర్పడింది; వేలాది ఎకరాలలో పంట ధ్వంసమైంది. తెల్ల వరి పైర్లు, మెట్ట తోట పైర్లు జల విధ్వంసానికి బలైపోయాయి. బంగారం వంటి మాగాణులు చాలా చోట్ల ఇసుక తిన్నెలుగా మారాయి. రోడ్లు, వంతెనలకు జరిగిన నష్టం వర్ణించలేనిది. ఎన్నో పూరి కొంపలు కుప్పకూలాయి. 350మంది వరకు సజీవ జల సమాధి చెందారు. ఇంకొక ప్రక్క రోడ్లలో, రైలు పట్టాల వెంట చిక్కుక పోయిన ప్రయాణీకుల బాధలు వూహాతీతం. తిండిలేక, నీళ్లు లేక, నిలువ నీడ లేక, ఏడ్చే పిల్లలకు పాలు దొరకక, ఒక వంక కడుపులో ఆకలి, ఇంకొక ప్రక్క వెన్ను వణికించే చలి, పులి మీద పుట్టవలె ధారాపాత వర్షం, కాళ్ళ క్రింద నీళ్లు, నెత్తిపైనా నీళ్లే! పాపం, ఆ ప్రయాణీకులు ఎప్పటి జన్మలోని పాపానికో, ఈ నాలుగు రోజుల్లోనే శిక్ష అనుభవించేశారు.

జల ప్రళయం, ప్రకృతి విలయ తాండవం ఆంధ్ర దేశానికి, మరీ ముఖ్యంగా నెల్లూరు జిల్లాకు కొత్త కాదు. రెండు మూడేళ్లకొక సారైనా ప్రకృతి తన ప్రాణాంతక వెలగాటాలాడి పోతూనే వుంటుంది మనతో! ఎన్ని దెబ్బలు తగిలినా, ఎన్ని సార్లు విషాదాను భవాలు చవిచూసినా ఇటువంటి విపత్తుల నుంచి గుణపాఠాలు నేర్చుకోలేక పోతున్నది ప్రభుత్వం; ఆ దెబ్బను కాచుకొనే నేర్పును సంతరించు కోలేక పోతున్నారు జనం. నిజంగా దురదృష్టకరమైన విషయమిది!

పెన్న, పాపాఘ్ని, బొగ్గేరు, చిత్రావతి, చెయ్యేరు, స్వర్ణముఖి, కైవల్య, కాళంగి వంటి నదులు; కొండల మీద జారిపడి, గంట రెండు గంటల పాటు ఉధృతంగా ప్రవహించే వాగులు, వంకలు పొంగి పొర్లడం వలన జరిగిన విధ్వంసమిది. ఈ జల ప్రవాహాలన్నీ మెట్ట ప్రాంతానికి చెందినవి కావడం గమనార్హం. నీటి మడుగు అంటే ఎట్లా వుంటుందో చూసి ఎరుగని రాయలసీమ ఎండు బ్రతుకులను జల సముద్రంలో ముంచెత్తి, బీభత్సం సృష్టించి, వికటాట్టహాసం చేశాడు వరుణ దేవుడు. అనంతపురం, ఉదయగిరి వంటి ప్రాంతాల వారికి నీటి కరువు తెలుసు, కన్నీటి బాధలు తెలుసు కాని; వూళ్లను ముంచెత్తే నీళ్ల వరదలు ఎప్పుడు చూసి వుంటారు పాపం? కోస్తా జిల్లాల్లోనైతే - పదేళ్ల పిల్లవాడికీ జల ప్రళయం చూసిన అనుభవం వుంటుంది. మెట్ట ప్రాంతాలు కాబట్టి, కాటికి కాళ్లు చాపిన ముదుసలులూ తమ జ్ఞాపకాల దొంతరల నుంచి వరదల అనుభవాలను వెలికి తీయలేక పోయారు.

అయితే కేవలం నదులు, వాగులు పొంగి వుండి వుంటే - ఇంతటి అనర్థాలు జరిగి వుండేవి కావు. చెరువులు, కాలువలకు గండ్లు పడడం వల్లే వూళ్లకు వూళ్లు మునిగిపోయాయి; మూడు వందలకు పైబడిన సంఖ్యలో జనం ప్రాణాలు తీశాయి. ప్రకాశం జిల్లాలోని ఒక్క రాళ్లపాడు రిజర్వాయర్ 200 మందిని పొట్టన పెట్టుకున్నది. వారం రోజుల నుంచి మద్రాసు - విజయవాడల మధ్య రైళ్లు, బస్సులు తిరగకుండా చేసింది. మరొక రెండు వారాలకు కాని వాటికి మోక్షం లభించేట్లు లేదు.

ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు గారు ఈ విధ్వంసానికంతటికీ కారణం ప్రకృతి ఆగ్రహమని గంభీరంగా ప్రకటనలు దంచుతున్నారు. ఎంత ఎక్కువగా ఆగం చేస్తే అంత అధికంగా నిధులు కేంద్రం నుంచి పిండుకోవచ్చు నన్నది ఆయన ఆశ. కాని, ఆ విలయానికి కారణం కేవలం అధికారుల అవినీతి, పాలకుల రాజకీయ కక్కుర్తి అనడం నిజం.

జమీన్‌రైతు

అసలు కారణం అదే - ప్రకృతి పగ కానేకాదు. రాళ్లపాడు చెరువుకు ఏడాది క్రితం గండి పడింది; దానంతటది పడలేదు; కొందరు రాజకీయ వాదులు గండి కొట్టారు. రాళ్లపాడు చాలా పెద్ద చెరువు. అంత చెరువుకు గండి పడితే, దాన్ని పూడ్చడానికి ఎంత శ్రద్ధ తీసుకొని వుండాలి? కాని అధికారులు కాంట్రాక్టర్లు కలిసి తూకమాలిష్‌గా మట్టివేసి, బిల్లులు దిగమింగారు. ఫలితం ఈ విధ్వంసం! ఆ పూడ్చిన మట్టి కరిగిపోవడం వల్ల చెరువు నీళ్లు పుట్టలోంచి పడగ విప్పుతూ దూకిన విషనాగుల వలె విరుచుక పడి గ్రామాలకు గ్రామాలను స్మశానాలుగా మార్చాయి. జాతీయ రహదారిని పది కిలోమీటర్ల పొడవునా తుడిచి పెట్టాయి; రైలు పట్టాలను 5 కిలోమీటర్ల దూరం వుయ్యాల లూపాయి. గండి సక్రమంగా పూడ్చి వుంటే ఈ ఘోరం జరిగేదా? ఇందరి ప్రాణాలు తీసిన ఆ ఇంజనీర్లకు, కాంట్రాక్టర్లకు మన చట్టం ఏ శిక్ష విధించదు; మన ప్రభుత్వాలు ఏ చర్యా తీసుకోవు. అది మన దౌర్భాగ్యం!

ఒక్క రాళ్లపాడే కాదు - తెగిన చెరువుల్లో ముప్పాతిక భాగం లోప భూయిష్టమైన నిర్మాణాల వల్లే జరిగిందనడం నిజం. చెరువు గండ్ల పూడికను తమ వ్యాపారంగా మార్చుకొన్న పిడబ్ల్యుడి ఇంజనీర్ల నైచ్యమే ఈ జల బీభత్సం సృష్టించిందనడం ఆరోపణ కాదు; అక్షర సత్యం. గతానుభవాల నుంచి పాఠాలు నేర్చుకో గల్గితే; కనీసం ఇప్పుడైనా ప్రభుత్వం కఠినంగా వ్యవహరించ గల్గితే భవిష్యత్‌లోనైనా ఇటువంటి ప్రమాదాలు తప్పుతాయి.

---

50 ఏళ్ళ క్రితం ఈ వారం

జమీన్‌రైతు

25-10-46

పేజీలు:8 వెల:0-1-6

నెహ్రూ నెత్తురు కారుకొంటూ బయటపడ్డాడు

నెహ్రూ, గఫర్‌ఖాన్, ఖాన్‌సాహెబు ప్రభృతులు గతవారంలో సరిహద్దు ప్రదేశం వజీరిస్తాన్ కొండజాతి వారితో కలుసుకొని వచ్చారు. అక్కడ ఎక్కువగా పఠానులున్నారు. వారికి కాంగ్రెస్‌పై ద్వేషమును పురికొల్పి యున్నారు కొందరు; అదంతా జిన్నా, తెల్లదొరలు కలిసి చేసిన కృషే నంటున్నారు. తత్ఫలితంగా ఆ ప్రాంతంలో సంచారం చేసేటప్పుడు నెహ్రూ గారిమీద గుండు పేలాయి; ఫిరంగులు కాలాయి. ఒక చోట రౌడీలు చుట్టుముట్టేశారు. వారి చర్యలలో నెహ్రూ బృందం వారి 12కారులు పగిలి పొయ్యాయి. అందరూ దెబ్బలు తిన్నారు. గఫర్‌ఖాన్‌కు చేతివేళ్లు విరిగి పొయ్యాయి. ముక్కు పగిలి పోయింది. నెహ్రూకు, ఖాన్‌సాహెబ్‌కు గూడ రాళ్లదెబ్బలు తగిలాయి. భారత దేశ స్వాతంత్ర్య స్థాపన సందేశమును తప్పిగరంగా వజీరిస్తాన్‌లో ప్రచారం చేసి గండాలను గట్టెక్కి ప్రాణాలతో బయటపడ్డారు నెహ్రూ ధీరుడు; నిన్ననే ఢిల్లీ చేరారు. నిలబడిపోయి ఉండిన ప్రతి భారతీయుని ఉచ్ఛ్వాస నిశ్వాసాలు నేడు ధారాళంగా కదులు చున్నవి.

గంగవరం ఇనాం రైతులకు జిరాయితీ హక్కు ఉన్నది; నెల్లూరు సబ్ జడ్జి తీర్పు

కోవూరు తాలూకా గంగవరం శ్రోత్రియందారు రైతుల మీద దావా తెచ్చియుండెను. ఆగ్రామం ఎస్టేటు క్రిందకు రాదనియు, రైతుల స్వాధీనంలో ఉండే భూములను తమ స్వాధీన పెట్టవలెననియు ఇనాందారు వాదము.

నెల్లూరు ప్రిన్సిపల్ సబ్ జడ్జి శ్రీ యన్.తులసిదాసు నాయుడు గారు కేసు విచారించి తీర్పు చెప్పిరి. గంగవరం ఇనాము గ్రామము 1936 - 1945 సవరణ చట్టములకు పూర్వమే ఎస్టేటు క్రింద అన్వయిస్తుందనియు, అందులోని సాగుబడి భూముల యందు రైతులకు జిరాయితీ హక్కు ఉన్నదనియు చెప్పుచు ఇనాందారు తెచ్చిన దావాను త్రోసివేసిరి.

-మూ.వి

లండన్ పులిని చూచి బెజవాడనక్క వాతపెట్టు కొన్నది

లండన్‌లో కమ్యూనిస్టులు లేవదీసిన బలవద్గృహ ప్రవేశోద్యమాన్ని, కొద్ది యెత్తున బెజవాడ కమ్యూనిస్టు భయ్యాలు మొదలు పెట్టారు. ఇల్లులేని వారికి ఉల్లాసంగానే ఉండవచ్చు ఇది. కాని ఒళ్లు వాతలు తేలేసరికి కళ్లు తెలవేయడం గూడ జరిగిందిలెండి. అంతా ఒక రోజులోనే - పుట్టుక చావుగూడాను.

అసలు కథేమిటంటే బెజవాడలో ఖాళీ స్థలాలలో ఇళ్లు వేసుకొనే ఉద్యమాన్ని లేవదీశారు. ఇండ్లులేని వారికి ఇవి బాగా నచ్చుతుంది. బస్తీలలో ఇండ్ల సమస్య ప్రధానమాయె. ఇంటెం వదే అంటే సరే అనుకొని సాయుధ సాధన సంపత్తితో ఇళ్లు వేసుకోబోయారు. నలుగురూ

కొరవ 10 పేజీలో

కాంగ్రెస్ పార్టీని రద్దు చేసేయడం మేలు కాదా?

దేశానికి స్వాతంత్ర్యం వచ్చాక కాంగ్రెస్ సంస్థను రద్దు చేయాలని జాతిపిత మహాత్మా గాంధీ తలపోసారు. కాని అప్పటికే పార్టీలో చేరిపోయిన స్వార్థపర శక్తులు ఆపని చేయకుండా చేసాయి. నెహ్రూ, ఇందిరా గాంధీ తరాలు పార్టీని భ్రష్టు పట్టించ కుండా తమకు తోచిన రీతిలో దేశసేవ చేసారు. పార్టీని దేదీప్యమానం చేశారు. తరువాత తరంలోని నాయకులు కామధేనువు వంటి పార్టీని నానా భ్రష్టుత్వం పట్టించారు. పీవి నరసింహా రావు గారి హయాంలో పార్టీ పట్టి పోయింది. చెట్టు పేరు చెప్పి కాయలమ్ము కొనే నాయకులు తప్ప ఏ విధంగానూ పార్టీకి పనికిరాని వారే ఎక్కువయ్యారు. గతిలేక సీతారాం కేసరిని అధ్యక్ష పదవిలో కూర్చోబెట్టారు గాని, ఆయన ఆ పదవికి ఏ మాత్రం సరిపోరు. ప్రస్తుతం పార్టీ అన్ని రకాలుగా భ్రష్టు పట్టిపోయి ఉంది. ఈ దశలో పార్టీ మరింత ప్రతిష్ట కోల్పోకుండా దానినీ రద్దు చేయడం మంచిది.

కావలి పి. వీరాంజనేయులు

లక్ష్మీపార్వతి గెలుపు - అసెంబ్లీ కాలక్షేపం!

కాలం కల్సి రానప్పుడు తప్పు పోతుందనేది సత్యం. రెండు వారాల క్రితం 'జమీన్ రైతు'లో కోవూరు శాసన సభ్యుడు నల్లపు రెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి ఒక ప్రకటన చేస్తూ ఉప ఎన్నికల తరువాత లక్ష్మీపార్వతి తట్టా బుట్టా సర్దుకొని గుంటూరు వెళ్లడం ఖాయమన్నారు. బహుశా చంద్ర బాబు ప్రాపకం సంపాదించను ఒకప్పటి ఈ లక్ష్మీపార్వతి విశిలవ్య శిష్యుడు ఈ మాటలని వుండొచ్చు. కాని లక్ష్మీపార్వతి గెలిచి కూర్చుంది. రేపు అసెంబ్లీలో ఆమె చంద్రబాబుతో పాటు, ప్రసన్న చిట్టా కూడా విప్పుతుంది. పాపం ప్రసన్న నేరుజారి చిక్కుల్లో పడిపోయాడు. ఏది ఏమైనా లక్ష్మీపార్వతి గెలుపు అసెంబ్లీలో మంచి కాలక్షేపం.

కొడవలూరు పెంచలయ్య

'గ్రామణి' వెనుక కథ!

ఆర్టీసీ వారు గ్రామీణ ప్రాంతాల్లో కొన్ని బస్సులు త్రిప్పుతూ వాటికి 'గ్రామణి' అని పేరు పెట్టారు. రవాణా సంస్థ అధికారులు ఏ అర్థ వివేచనతో ఆ పేరు పెట్టారో అర్థం

జనవాణి

కావడం లేదు. వ్యాసకృత - 'విష్ణు సహస్ర నామ స్తోత్రం'లో 'గ్రామణి' పదం విష్ణువుకు గల వేయి పేర్లలో ఒక్కటిగా చెప్పుకోవచ్చు. విష్ణువుకు గల 219వ పేరుగా 'గ్రామణి' పేర్కొనెందుకు ఆది శంకరులు 'భూత గ్రామస్య నేతృత్వా గ్రామణీః' అని భాష్యమిచ్చారు. సకల భూతములకు నేత అంటే శ్రేష్ఠుడు కనుక 'గ్రామణి' అన్నారు. గ్రామణి అని పేరు పెట్టి విష్ణువు నామాన్ని ప్రజల చేత స్మరింపే

జేయడంలో ఆర్టీసి అధికారులు తమకున్న తెలివిని ప్రదర్శించారు.

నెల్లూరు ఆర్. శ్రీశైలం

నాగభూషణమ్మ తన తప్పులు సరిదిద్దుకోవాలి!

జిల్లాపరిషత్ ఛైర్ పర్సన్ డాక్టర్ నాగభూషణమ్మ ఏ ముహూర్తాన రాజకీయాల్లో ప్రవేశించారో గాని అన్నీ అర్థంకులే. అగ్రవర్ణాల వాళ్లు ఒక పథకం ప్రకారం ఆమెను పని చేయనీయడం లేదు. స్వాతంత్ర్యం వచ్చాక రాజకీయ పదవులను ఎక్కువగా ఆది ఆంధ్రులే అనుభవించారు. అరుంధతీయులు ఇప్పుడిప్పుడే తమ హక్కులు తమకివ్వాలని పోరాడు తున్నారు. పాత రోజుల్లో నేటి అగ్రవర్ణ నేతల ఆటలు ఏదో విధంగా సాగేవి. దళితుడిగా ముఖ్యమంత్రి పదవిని చేపట్టిన దామోదరం సంజీవయ్యను అగ్రవర్ణాల వాళ్లు ఎన్ని తప్పులు పెట్టలేదు? కొన్ని దళిత వర్గాలను వెనకేసుకొని వచ్చి నాగభూషణమ్మను కూడా తప్పించాలని చూస్తున్నారు. ఆమె తన తప్పులను సరిదిద్దు కోవడం మంచిది.

నెల్లూరు టివి నారాయణ

రంగడికి అన్యాయం జరిగింది

రంగనాయకుల స్వామి దేవస్థానం భూములను ఇష్టమొచ్చినట్లు ఆక్రమించుకొని కొందరు సొమ్ము చేసుకొంటున్నారు. కాని ప్రభుత్వం ముందు వెనుక ఆలోచించ కుండా ఈ [illegible] దేవస్థానం కోనసీమలం [illegible] నెల్లూరు చెరువు [illegible] పెద్దాసుపత్రి

కొరవ 10 పేజీలో

4 | జమీన్‌రైతు | 25.10.1996

ముఖ్యమంత్రి నెల్లూరు పర్యటన

పని చెడగొట్టడం తప్ప వచ్చి చేసిందేమీ లేదు!

కొంతంత రాగం తీసి తుమ్మెద పదం పాడిన చందాన ముఖ్యమంత్రి నెల్లూరు పర్యటన ముగిసినది. ఏదయు అర్థంకాక పోయారు, వచ్చారు అన్నట్లు, ముఖ్యమంత్రి నెల్లూరుకు వచ్చారు, వెళ్లారు; అంతే! చెప్పి సాధించింది ఏమిటి అని చూసుకొంటే ఏదీ కనిపించడం లేదు. రావాలి కాబట్టి వచ్చాను అన్నట్టుండిందాయన పర్యటన. కేవలం ఒక గంట వ్యవధిలో టౌన్‌లోని ఒక కాలనీ, రెండు బాధితుల శిబిరాలు మాత్రమే చూశారు. హెలికాప్టర్‌లో ఎగిరి వెళ్లేటప్పుడు ఏదైనా నష్టం గమనించారో లేదో కాని; నేల మీద దిగినప్పుడు మాత్రం ఎవరి కష్టాన్నీ పరామర్శించలేదు. ప్రత్యేక సహాయమూ ప్రకటించ లేదు. రైతులకు జరిగిన పంట నష్టం గురించి పూనుకోలేదు. తెగిన చెరువు కట్టలు ఎప్పుడు రిపేరు చేయించేది చెప్పలేదు. ఇళ్లు కూలిన వీధి బిక్కికి తిండిగింజలు, వెయ్యి రూపాయల నగదు సహాయం తప్ప, ముఖ్యమంత్రి చేస్తానన్న మేలు మరేదీ లేదు.

ఇంత మాత్రం భాగ్యానికి ఆయన రావడమెందుకు? ఎంత ఖర్చు, ఎంత యాతన ఆ పర్యటనకు? పైగా ఒకటికి రెండుసార్లు క్యాన్సిల్ అయ్యి, ముచ్చటగా మూడవసారి వచ్చారాయన. ఆయన రాకున్నా మొదటి రెండు సార్లూ అధికారులకు శ్రమ తప్పలేదు. పైగా ఆ రెండు రోజులూ సహాయ కార్యక్రమాలకు విఘ్నం. 20తేది సూళ్లూరుపేటకు ముఖ్యమంత్రి విచ్చేస్తున్నారని వర్తమానం అందడంతో పోలోమని జిల్లా అధికారు లందరూ అంది అందని సఫారీ సైకతో అక్కడికి పరిగెత్తారు. ఆయన వస్తారు వచ్చి తన పర్యటన సరిపెట్టుకొన్నారని ఆలస్యంగా వర్తమానం అందడంతో ట్రాఫిక్ జాంల మధ్య బ్రతుకుజీవుడా అంటూ అర్ధరాత్రి నెల్లూరు చేరారు. 21తేది మధ్యాహ్నం ఆయన గాలొస్తున్నట్లు మరో సందేశం వచ్చింది. నెల్లూరు పోలీస్ పేరేడ్ గ్రౌండ్‌లో అన్ని ఏర్పాట్లు చేసి చీకటి పడేవరకు చకోర పక్షుల్లా ఎదురుచూసి, మానిఅలసిపోయారు. ముఖ్యమంత్రి వింగి నుంచి ఆత్మకూరు, వింజమూరు, ఉదయగిరి చూస్తూ వెళ్లి విజయవాడ చేరారని ఎస్పీగారు ఒకే కథ చెప్పి కొట్టారు. మళ్లి 23తేది రాత్రి ముఖ్యమంత్రి నెల్లూరు వస్తున్నట్లు సందేశం వచ్చింది. ఈసారైనా వస్తారా రారా అని తిట్టుకొంటూ అధికారులు; ప్రత్యేక సహాయ మేందిస్తారని బాధితులు ఎదురు చూశారు.

> **అరగంట షికారుకు అధికారులు మూడు రోజులు హైరానా పడ్డారు!**

నెల్లూరు విమానాశ్రయంకు 23తేది రాత్రి 11-30 సమయంలో చంద్రబాబు 'నగర ప్రవేశం' చేశారు. ఉదయాన లేచి పార్టీ ఎమ్మెల్యేలు, నాయకులతో, అధికారులతో మాట్లాడారు. చివరన పత్రికల వారితో ముచ్చటించారు. జిల్లాలో 79కోట్ల 51లక్షల రూపాయల నష్టం వాటిల్లిందన్నారు. శాఖ, శాఖకు జరిగిన నష్టాన్ని వివరించి జిల్లాకు 15కోట్ల సహాయం రాష్ట్ర ప్రభుత్వం తొలిదశగా అందించినట్లు చెప్పారు. జరిగిన నష్టాలకు సంబంధించిన పనులను నిర్ణీత సమయంలో పూర్తి చేయను ప్రణాళిక సిద్ధం చేసినట్లు చెప్పారు. అవినీతికి ఆస్కారం ఇవ్వకుండా కొన్ని పనులు శ్రమదానం క్రింద ... అప్పగిస్తామని; ఆర్ అండ్ బి రహదారి, రోడ్లు భవనాల శాఖ పరిధిలోని రోడ్లకు ఆయా శాఖలచేత తాత్కాలిక మరమ్మత్తులు చేయించనున్నామని; జిలాలో మూడురోజుల్లో అధికారులు సహాయక చర్యలు పూర్తి చేస్తారని చెప్పా; ప్రతి అధికారి నిజాయితీగా పని

కొరవ 11 పేజీలో

సణుగుడు

* కలెక్టర్ మంచిపని చేశారు!

* పార్వతమ్మ గారు పరామర్శకు రాలేదేమి?

* జిప ఛైర్మన్ త్యాగాలాపన!

ముఖ్యమంత్రి శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడును గుంటలు, గతుకుల రోడ్లలో త్రిప్పి కలెక్టర్ గారు మంచి పని చేశారు. రోమశిల గెస్టహౌస్ నుంచి మద్రాసు బస్టాండు, ట్రంకురోడ్డుల మీదుగా మస్తాన్ నగర్, దీబడి కాలేజిలకు వెళ్లారు ముఖ్యమంత్రి. తిరిగి అదే దారిన పెరేడ్ గ్రౌండ్సులో హెలికాప్టర్ దగ్గరకు వెళ్లారు. ఈ రోడ్డు ప్రయాణంలో ఎక్కడా, ఒక్క చోట కూడా కృత్రిమ ఏర్పాటు జరగలేదు. అవే గుంటలు, గతుకులలో పడుతూ, లేస్తూ తిరిగింది ముఖ్యమంత్రి కారు. కనీసం గుంటల్లోని నీళ్లు కూడా తోడించలేదు.

సాధారణంగా ముఖ్యమంత్రి పర్యటనకు వస్తే రాత్రికి రాత్రే వీధులకు ముస్తాబు చేస్తుంటారు అధికారులు. గుంటలు మట్టితో కప్పి, పైపైన కంకర చల్లి నిబనిబ కారు మెత్తగా, ఖుషీగా జారిపోయేటట్లు చేస్తుంటారు. ఆ గుంటలు కప్పిన మట్టి ఆ కారు వైరులో లేచిపోయి, జనం కళ్లలో మట్టి కొట్టి పోతుంటుంది. విటుడిని ఆకర్షించడానికి పూసుకొన్న పౌడరు కోటింగ్ చారికలు చారికలుగా లేచిపోయిన చవకబారు వేశ్య ముఖారవిందం వలె కన్పిస్తాయప్పుడు నగరంలోని రోడ్లు! కాని రాజకీయ వాదులకు ఆ వైహార్యాని అంటేనే మక్కువ. తమ భోగం కోసం లక్షలకు లక్షలు ప్రజా ధనం దుర్వినియోగం కావడాన్ని వారు మహదానందంగా ప్రోత్సహిస్తారు; తమ కారు అట్నుంచి అటుపోగానే మట్టి క్రింద కప్పి పెట్టిన గుంటలు తిరిగి యధా ప్రకారం ప్రత్యక్షమౌతాయని తెలిసి ఆ మెరమెచ్చు పని చేసిన వారిని మహా గొప్పగా మెచ్చుకొంటుంటారు.

కాని కలెక్టర్ డాక్టర్ సాంబశివరావు గారు చంద్రబాబుకు ఆ భోగం సమకూర్చ లేదు. సాదాసీదాగా త్రిప్పి పంపేశారు. వీధుల ముస్తాబుకు వ్యవధి వుండినా పూనుకోలేదు. కలెక్టర్ తలుచుకొని వుంటే అది పెద్ద పనేకాదు. అందుకాయన్ను అభినందిద్దాం! చంద్రబాబు మాత్రం కలెక్టర్‌ను తిట్టలేక ఆత్మకూరు దగ్గర ఆర్ అండ్ బి అధికార్లను తిట్టినట్లున్నారు - రోడ్లకు తాత్కాలిక మరమ్మత్తులు చేయించలేదని!

***

దోశేంద్ర

కావలి, ఉదయగిరి, ఉలవపాడు, సింగరాయకొండ వగైరా పూళ్లలో అంతటి వరద బీభత్సం జరిగితే ఒంగోలు ఎమ్పి శ్రీమతి మాగుంట పార్వతమ్మ గారి పేరు, పూను వినపడలేదేమి? సాధారణ పరిస్థితులలోనే గ్రామాలలో విస్తృతంగా పర్యటిస్తుంటారామె; ఈఅసాధారణ విపత్తు సమయంలో మద్రాసు వదిలి రాకపోవడానికి కారణం - అనారోగ్యమా? లేక రాజకీయ వైరాగ్యమా?

మాగుంట సుబ్బరామిరెడ్డి గారి

కొరవ 7 పేజీలో

విజయమహల్ బ్రిడ్జికి ఇప్పుడైనా మోక్షం లభిస్తుందా?

విజయ మహల్ బాక్స్ టైప్ బ్రిడ్జి వద్ద అప్రోచ్ రోడ్ల నిర్మాణానికి సేకరించిన ప్రైవేట్ స్థలానికి డబ్బు చెల్లించేందుకు మునిసిపాలిటీ అంగీకరించింది. జిల్లా కలెక్టర్ తనకున్న అధికారంతో ఈ స్థల సేకరణ చేసిన అనంతరం, ఎంత మేరకు స్థల యజమానులకు నష్టపరిహారం చెల్లించ మంటారో ఆ మేరకు మునిసిపాలిటీ చెల్లిస్తుంది. అప్రోచ్ రోడ్ల స్థల విషయంలో నిర్ణయం తీసుకోవాలనే ఉద్దేశ్యంతో 22 తేది ప్రత్యేక మునిసిపల్ సమావేశాన్ని ఛైర్మన్ ఆనం వివేకా నంద రెడ్డి అధ్యక్షతన జరిపారు. గేటు సమస్య మీద ధర్నా చేస్తున్న సిపిఎం పార్టీ కౌన్సిలర్ ఉపాలణి మాట్లాడుతూ స్థల స్వాధీనం పేరిట 25 లక్షల రూపాయల మునిసిపల్ ధనాన్ని ప్రక్కత్రోవ మళ్లించడం సహేతుకం కాదన్నారు. మునిసిపల్ ప్లాను, రోడ్ల నిర్మాణం గజిబిజిగా ఉండడం వల్ల ఇంత ఖర్చు పెట్టినా మళ్లీ ఈ ప్రాంతంలో ట్రాఫిక్ సమస్య తలెత్తుతుందని విచారం వ్యక్తం చేసారామె. స్వతంత్రుడు సంధాని భాషా మాట్లాడుతూ కోర్టులో ఎవరు కేసు దాఖలు చేశారు; కోర్టు చెప్పిన తీర్పు ఏమిటో వివరించమని అధికారులను కోరారు. వివాదంలో ఉన్న స్థలం టి-అప్పటి రోడ్డు క్రింద వదిలినట్లు ఉందని అంటున్నప్పుడు ఆ స్థలాన్ని ఎందుకు మునిసిపాలిటీ డబ్బుతో కొనుగోలు చేయాలని ప్రశ్నించారాయన. కమీషనర్ రామసుబ్బా రెడ్డి హైకోర్టు ఇచ్చిన పై ఉత్తర్వు చదివి వినిపించినా సభ్యులు సంతృప్తి పడలేదు. ఈ సమస్య విషయమై తప్పంతా అధికారుల దేనని దుయ్యబట్టారు. అప్రోచ్ రోడ్ల తీర్మానాన్ని మునిసిపల్ వైస్ ఛైర్మన్ దశరథరామయ్య ప్రతిపాదించగా వార్డు సభ్యురాలు చెన్నారెడ్డి సరోజనమ్మ బలపరిచారు. మునిసిపల్ కార్మికులు చేస్తున్న సమ్మెకు కౌన్సిల్ మద్దతు ప్రకటించింది.

రాజేశ్వరమ్మ తిరునాళ్లలో సాంస్కృతిక వైభవం

అక్టోబర్ 13తేది నుండి 21వరకు దర్గామిట్ట శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారి పుష్కర శరన్నవ రాత్రోత్సవాలు వైభవంగా జరిగాయి. విద్యుత్ దీపాలంకరణ, పూజలు, సాంస్కృతిక కార్యక్రమాలు ఆలయ ధర్మకర్తల మండలి ఛైర్మన్ కె.వి.

నెల్లూరు సంగతులు

రాఘవరెడ్డి భగవద్భక్తికి, కళాహృదయానికి, కార్యనిర్వహణ నైపుణ్యానికి ప్రతీకలుగా నిలిచాయి. చిత్రకార్తె జోరు వర్షం కూడాసాహితీ, సాంస్కృతిక కార్యక్రమాలను నిలువరించ లేకపోయింది. తొలిరోజు గుంటూరుకు చెందిన బ్రహ్మశ్రీ కోట సచ్చిదానంద శాస్త్రి భాగవతార్ 'సత్రసిశాల' హరికథ శ్రోతల హృదయాలలోముక్తి ప్రదాయకమై వర్ధిల్లింది.

విశాఖపట్నం రాగాయని కుమారి పంతు రమ "దేవి" సంగీత కచ్చేరి భక్తి భావంతో ఆరాధ్య ప్రాయిని అందుకొంది. దేవి దివ్యమంగళ రూపాన్ని శ్రోతల గుండెల్లో నిలిపిందామె.

మద్రాసు వాస్తవ్యురాలైన భరత చందర్ శ్రీమతి కౌశల్య శ్రీనివాసన్ ప్రదర్శించిన భరత నాట్యం ముద్దొచ్చే రూపానికి ముచ్చటైన అభినయం. సొగసైన వివిధ భంగిమలతో సొంపైన నృత్యాన్ని రూపొందించిన ఆమె నాట్య సౌందర్యం మధురానుభూతిని మిగిల్చింది.

మద్రాసుకు చెందిన యువ భారతి, కుమారి లలిత, కుమారి నందిని వయోలిన్ ద్వయం వైవిధ్యం నిండిన అంశాలను పలికించటంలో తమదైన ప్రత్యేక తీరును వ్యక్తం చేశారు.

మద్రాసుకే చెందిన భరత చూడామణి మురళీధరన్, మణిమేఖలై "భరతనాట్యం" ప్రేక్షకులకు కను విందుచేసి ఆనంద పరిచింది.

చిత్రకార్తె వర్షధార శబ్ద మాధుర్యం నేపధ్య సంగీతం కాగా హైదరాబాద్ సిస్టర్స్ లలిత, హరిప్రియల కర్ణాటక సంగీతం చల్లని వాతావరణంలో హృద్యంగావ్యాపించింది. అప్పుడు అక్కడ కురిసింది నీళ్ళ వర్షం కాదు సంగీతామృత వర్షం.

విజయవాడ ఆలిండియా రేడియో అసిస్టెంటు స్టేషన్ డైరెక్టరు శ్రీ మంగళగిరి ఆదిత్య శివప్రసాద్ వయోలిన్ శ్రోతల మనసులను ఊయలలు చేసి ఊగించింది.

చివరి రోజు బాంబే సిస్టర్స్ లలిత, సరోజల కర్ణాటక సంగీత కచ్చేరి అమృత ప్రాయమైన మాధుర్యాన్ని అందించి శ్రోతలకు అనంతమైన అభిమానాన్ని అందించింది.

సిఎం పర్యటనే ముఖ్యమా?

ముఖ్యమంత్రి నెల్లూరు రాకను పురస్కరించుకొని ప్రత్యామ్నాయ పారిశుధ్య కార్యక్రమాలను హడావుడిగా జరిపించింది మునిసిపాలిటీ; ప్రైవేట్ కార్మికులతో ఈ పనులు చేయించను, మునిసిపల్ కార్మికులు అడ్డు తగలడంతో పోలీసులు రంగ ప్రవేశం చేయాల్సి వచ్చింది. 150 మంది ప్రైవేట్ కార్మికులు తట్టా, బుట్టా తీసుకొని

కొరవ 11 పేజీలో

'రెండుకోట్లివ్వకుంటే నెల్లూరు రోడ్ల రిపేరు నాతరం కానేకాదు'

భారీవర్షాలు, వరదల కారణంగా నష్టపోయిన కుటుంబాల వారికి ప్రభుత్వం ప్రకటించిన సహాయం చాలదని మునిసిపల్ ఛైర్మన్ ఆనం వివేకానంద రెడ్డి చెప్పారు. 23 తేది మునిసిపల్ ఛాంబర్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పూర్తిగా పాడైన ఇళ్లకు ప్రకటించిన వెయ్యిరూపాయలకు టార్పాలిన్లు కూడా రావని, వీరికి 2500 రూపాయలు చెల్లించాలని కోరారు. మృతుల కుటుంబాలకు 2 లక్షల రూపాయల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలన్నారు. ప్రభుత్వ సహాయ, పునరావాస కార్యక్రమాల పట్ల వివేకానంద రెడ్డి అసంతృప్తి ప్రకటించారు.

వర్షాల వల్ల టౌన్‌లో చిత్తు చిత్తయిన రోడ్ల నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం రెండు కోట్ల రూపాయలు వెంటనే విడుదల చేయాలని ఛైర్మన్ కోరారు. మునిసిపాలిటీ తన వద్ద నున్న నిధులతో ఐదారు లక్షల మేర ప్యాచ్ వర్కులు మాత్రమే చేయించ గలరన్నారు. అయ్యప్ప గుడి నుంచి అంబేద్కర్ బొమ్మ, గాంధీ బొమ్మ మీదుగా వెంకటేశ్వర పురం, అంబేద్కర్ బొమ్మ నుంచి పుత్తుకూరు వైపుకు సాగే రోడ్డు ఆర్ అండ్ బి శాఖదని ఈ రోడ్డు విషయమై తానే స్వయంగా ఆ శాఖాధికారులతో సంప్రదిస్తా నన్నారు. అయ్యప్ప గుడి నుంచి 4 లైన్ల సిమెంటు రోడ్డుకు రాష్ట్ర ప్రభుత్వం తన వాటాగా ఇవ్వాల్సిన 50 శాతం నిధులు సమకూర్చ నందువల్లే పని ఆగిపోయినట్లు ఛైర్మన్ ప్రభుత్వ వైఫల్యాన్ని ఎత్తి చూపారు.

బాధితులకు సాయం

భారీవర్షాల వల్ల రోడ్లు దెబ్బతినడంతో ఆర్టీసీ బస్సులు నడవకుండా పోయాయి. నెల్లూరు ఆర్టీసీ డిపోలో 2వేలమందికిపైగా ప్రయాణీకులు చిక్కుకు పోయారు.

> **నెపం నిధులపైకి నెట్టేశారు మునిసిపల్ ఛైర్మన్**

21తేది వీరందరికి నెల్లూరు రీడింగు రూమ్, పెన్షన్స్ లైబ్రరీ యాజమాన్యం ఆహార పొట్లాలు అందజేసింది. ఈ కార్యక్రమంలో సంస్థ కార్యదర్శి మెట్టా చంద్రశేఖర్ రెడ్డి, సభ్యులు పులిమి దినకరరెడ్డి, మంకు వెంకటకృష్ణయ్య, బసపాటి బాబు, ఆంజనేయులు నాయుడు, ఎన్.వి. రమణయ్య, పి. సుధాకరరెడ్డి, కె. హరిప్రసాదరెడ్డి, ఎమ్. రామకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సింహపురి వాణిజ్య మండలి కూడా వరద బాధితులను ఆదుకొన్నది. 5వేల మంది బాధితులకు ఆహార పొట్లాలను 23తేది అందజేసినట్లు సంస్థ కార్యదర్శి డి. లక్ష్మినారాయణ తెలియజేశారు.

పెన్న వెల్లువ లెక్క

గత 144 ఏళ్లలో పెన్నా నదికి వచ్చిన వరద లెక్క ఇది. ఆనకట్ట దగ్గర రికార్డు చేసిన వివరాలివి.

సంవత్సరం	ఆనకట్టపై నీటి ప్రవాహం లోతు అడుగు–అంగు	క్యూసెక్కుల్లో నీటి ప్రవాహం
1852	24.5	--
1874	27.4	--
1882	28.3	6,15,602
1903	23.0	--
1909	25.3	4,27,300
1946	25.6	4,20,474
1949	26.4	4,73,603
1954	23.9	3,81,631
1958	20.7	2,49,900
1960	21.0	2,69,439
1976	21.9	2,93,097
1991	23.1	3,38,536
1996 (అక్టో)	22.5	3,15,600

రైల్వే పట్టాలకు, మొన్నటి నీటి ప్రవాహానికి ఇంచు మించు 5 అడుగుల తేడా వుండింది. 1949 వరదల్లో మాత్రమే వరద నీరు పట్టాలను ఇంచు మించు తాకింది. అప్పటికి పెన్నపై బ్రిడ్జి లేదు. ఆనకట్ట వారధే మద్రాసు – విజయవాడల మధ్య రాకపోకలకు మార్గం.

పెన్న ఆనకట్ట మొత్తం పొడవు 2040 అడుగులు; పట్టర్లు బిగించి వుండే ఆనకట్ట 1080 అడుగులు; మొత్తం 165 పట్టర్లున్నాయి; పట్టర్లు ఎత్తినప్పుడు ఆనకట్టలో 10 అడుగుల లోతు నీరు నిలుస్తుంది.



ఉదయగిరి తాలూకా మాసాయిపేట గ్రామం మొత్తం నామరూపాలు లేకుండా నాశనమై పోయింది. కూలిన గుడిసెల బీభత్స దృశ్యం ఇది.

ఇప్పటి వరదను మించి 1946, 49 లలో పెన్న ప్రవాహం!

పెన్నకు వచ్చిన 13 వరదల్లో 1946 నాటి పరిస్థితికి సంబంధించి పూర్తి వివరాలు లభ్యమౌ తున్నాయి. ఇప్పటి వలెనే అప్పుడూ పెన్నతో పాటు కైవల్య, స్వర్ణముఖి, చల్ల కాలువ తదితరాలు కూడా పొంగాయి.

డిసెంబరు 1 తేది వచ్చింది ఆనాటి తుఫాన్; ఇప్పటి వలెనే అప్పుడూ కడప, అనంత పురం, చిత్తూరు వంటి రాయలసీమ జిల్లాలను ముంచెత్తింది. 1 తేది నుంచి 8 తేది వరకు విడవ కుండా వర్షం. 6 తేది నాటికి పెన్నకు 25.6 అడుగుల నీరు వచ్చింది.

ఆనాటికి అత్యధిక వర్షపాతం రికార్డయ్యింది వాకాడులో! 72 పదున్ల వాన (1800 మి.మీ) పడిందట వాకాడులో; ఇప్పటి ఉదయగిరి వానకంటే అది మూడు రెట్లు ఎక్కువ. చెరువు తెగిపోయింది. స్వర్గీయ నేదురుమల్లి బాలకృష్ణా రెడ్డి పూర్లోని వారందరినీ ఒక చోట చేర్చి, హరిజనులకు భోజనాలు వండి పెట్టి కాపాడారట.

వెంకటగిరిలో ఆరడుగుల లోతు నీళ్లు పారాయి. తూర్పు వీధిలోని ప్రతి ఇల్లు నేలమట్టమైంది. బాలిరెడ్డి పాలెంలో వారంపాటు 4 అడుగుల నీళ్లు నిల్చి వుండినాయి.

కాళహస్తి దగ్గర స్వర్ణముఖి వంతెన పడిపోయింది. 6 తేది రాత్రి గూడూరు – సూళ్లూరుపేటల మధ్య రైలు కట్టకు చాలా చోట్ల గండ్లు పడినాయి. నాలుగంటే నాలుగు రోజుల్లో గండ్లు పూడ్చి, 10 తేది కల్లా రైళ్లు మళ్లీ నడిపించారు.

గూడూరులో 6 గుర్రాలు చనిపోయి, వెల్లువలో కొట్టుక పోయాయి. గూడూరు చెరువు కట్టకు మూడు చోట్ల గండ్లు పడ్డాయి.

నెల్లూరులో ప్రమాదమేదీ లేదు. పెన్న పొర్లు కట్టలు తెగలేదు. ఎవరూ చావలేదు. సంత పేట దగ్గర మాత్రం కట్ట తెగుతుందని భయపడి ఇసుక బస్తాలు వేశారట. అప్పట్లో ఏటి గట్టున కాపురం వుండిన 300 మంది పేదలకు ఉచిత బియ్యం – గుడిసెలు తిరిగి వేసుకోవ దానికి వెదురు గడలు ఇచ్చారట – టౌన్ కాంగ్రెస్ కమిటీ వారు. వెంకటగిరి – గూడూరుల మధ్య 10 వేల ఎకరాలలో ఇసుక దిబ్బలు ఏర్పడినాయి.

ఆ తర్వాత బియ్యం కొరత ఏర్పడింది. పశ్చిమ గోదావరి జిల్లా నుంచి తెప్పించి అమ్మారు.

కొరవ 8 పేజీలో

వెయ్యావులు కోల్పోయిన వరకవిపూడి భూస్వామి!

1946 వరదలో అత్యంత నష్టం చవిచూచిన వ్యక్తి – వరకవిపూడికి చెందిన వెయ్యావుల రామచంద్రా రెడ్డి. అప్పటి కింకా పశు సంపద విలువ తగ్గలేదు. ఎన్ని కాడెల ఎద్దులు, ఎన్ని ఆవులు వున్నాయనదాన్ని బట్టి రైతు ఆర్థిక ఔన్నత్యం అంచనా వేసేవారు.

వరకవిపూడికి చెందిన వేనాటి రామచంద్రా రెడ్డికి వెయ్యి ఆవులుండేవి. అదెంతో పెద్ద ఘనత. అందువల్ల ఆయన్ను వెయ్యావుల రామచంద్రా రెడ్డి అని పిలిచేవారు. ఆ రోజుల్లో ఇంతటి పశు సంపద కల్గిన రైతు జిల్లాలో మరొకరు లేరు.

1946 డిసెంబరు 1 తేది తనకున్న 1150 పశువులను రాపూరు అడవులకు మేత కోసం తోలుక వెళ్తుండినారట. సైదాపురం ఏటి వద్దకు చేరే సరికి నీళ్లు వచ్చాయి. వరద తగ్గిన తర్వాత ఏరు దాటాలనే ఉద్దేశ్యంతో వాటిని ఒడ్డునే కట్టేశారు. రాత్రికి ఏరు పెరిగింది. 2 తేది మధ్యాహ్నానికి పశువులు మునిగి పోయాయి. మనుషులు మాత్రం తాటిచెట్లు ఎక్కి ప్రాణాలు కాపాడు కున్నారు. పశువులన్నీ కొట్టుక పోయాయి. 3 రోజులు తిండి నీళ్లు లేకుండా తాటిచెట్లను కరచి పెట్టుకొని ప్రాణాలు కాపాడు కున్నారు. ఆ తర్వాత క్రిందకు దిగి బండ్ల మీద కూర్చున్నారు. తడిసిన పచ్చి బియ్యమే ఆహారం. 7 తేది ప్రక్క గ్రామాల వారు తెప్పలలో తిండి తెచ్చి పెట్టారట.

ఈ వరదలో పాపం వారివి 950 ఆవులు చనిపోయాయి. 200 ఆవులను మాత్రం క్రింది గ్రామాలలోని రైతులు ఒడ్డుకు లాగి రక్షించ గల్గారట. ఆనాటి వరదలో అత్యంత నష్టపడిన వ్యక్తి ఆయనే.

రామచంద్రా రెడ్డి కుటుంబం ఇప్పుడు నేలటూరులో వుంది. శ్రీ వేనాటి శ్రీనివాసులు రెడ్డి ఆయన కుమారుడు. వెయ్యావుల కుటుంబీకులుగా ఇప్పటికీ వారికి పేరే; కాని ఆవులు మాత్రం లేవు.

పెన్న వరదల చరిత్ర

పెన్నమ్మకు తరచూ రంగడి పాద స్పర్శ

రంగనాథ స్వామి పాదాలు స్పృశించి, తన జలంతో అభిషేకించి తన్మయత్వం పొందడం పెన్నమ తల్లికి చాలా సరదా! 1946 వరదలో పెన్న నీళ్లు గర్భగుడిలోకి ప్రవేశించి రంగడి విగ్రహం పాదాలు తాకి వెళ్లాయి. తిరిగి 1949లో మరొకసారి విగ్రహం సగం మునిగే పరిమాణంలో గర్భగుడిలోకి నీళ్లు వచ్చాయి. 1954లో, 1991లో రెండు సార్లు పెన్న నీళ్లు దేవాలయం ప్రాంగణంలోకి ప్రవేశించాయి. ద్వార పాలకుల వరకు వచ్చి, దేముడ్ని తాకకుండానే వెను తిరిగి వెళ్లిపోయింది పెన్న.

మొన్నటి వరద సమయంలో దేవాలయం వెనుక మెట్ల వరకు మాత్రమే నీళ్లు వచ్చాయి; లోపలకు ఎక్కలేదు.



నెల్లూరులో ఒకచోట మంత్రి రమేష్ రెడ్డిని సహాయం కోసం నిలదీసి ప్రశ్నిస్తున్న మహిళలు

నెల్లూరు నాలుగు వీధుల్లో
విహారి (పరిశీలకుడు)

జనార్దనరెడ్డి

మాజీ ముఖ్యమంత్రి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు శ్రీ నేదురుమల్లి జనార్దన రెడ్డి వెంకటగిరి ప్రాంతంలో పర్యటించి, వరద బాధితులను ఓదారుస్తున్నారు.

కేంద్ర బృందం రాక

నష్టాలు పరిశీలించేందుకు కేంద్ర అధికారుల బృందం 28వతేది నెల్లూరు జిల్లాలో పర్యటించ నుంది. కేంద్ర వ్యవసాయ శాఖ సంయుక్త కార్యదర్శి నీల గంగాధరం ఈ బృందానికి నాయకులు. ఉపరితల రవాణా, జలవనరులు, గ్రామీణాభివృద్ధి, ఆరోగ్య, ఆర్థిక, ప్రణాళిక శాఖల్లోని డిప్యూటీ కార్యదర్శులు ఈ బృందంలో ఇతర సభ్యులు. చిత్తూరు నుంచి 28వతేది సాయంత్రం ఈ బృందం నెల్లూరు జిల్లాలోకి ప్రవేశిస్తుంది. ఇంతకు మునుపు కేంద్ర బృందాలు నష్టాల ఆనవాళ్లు తుడిచి పెట్టుక పోయాక తీరిగ్గా పర్యటించేవి. ఈసారి తొందరగా వస్తున్నాయి.

ముఖ్యమంత్రి రుసరుసలు

నెల్లూరు పర్యటనకు వచ్చిన ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు ఎందువల్లనో తెలియదు కాని - ఇక్కడున్నంత సేపూ పచ్చిమిరపకాయ కొరికిన వాడివలె రుసరుసలాడుతూ, కస్సు బుస్సు మంటుండినారు. నెల్లూరులోనే ఆయన చిర్రు బుర్రులు ప్రారంభమైనాయి. సమీక్షా సమావేశంలో ముందు కలెక్టరును కసురుకొన్నారు; తర్వాత డిఎంహెచ్ఓ డాక్టర్ పూర్ణిమారెడ్డిని విసుక్కున్నారు; ఆత్మకూరుకు వెళ్లిన తర్వాత నడిరోడ్డుపై నిలబడి ఆర్ అండ్ బి ఇంజనీర్లపై విరుచుక పడ్డారు. తుఫాన్ సహాయ కార్యక్రమాలు నిర్వహించడంలో, రోడ్లకు తాత్కాలిక రిపేర్లు చేయించడంలో అధికార్లు అలక్ష్యంగా వ్యవహరిస్తున్నారని; ఆఫీసులు కదలకుండా కాలక్షేపం చేస్తున్నారని ముఖ్యమంత్రి చీవాట్లు పెట్టారు. మళ్లీ తను జిల్లాకు వచ్చేలోగా పరిస్థితి మారకుంటే ఖబడ్దార్ అని హెచ్చరించారు.

సిఎం గారికి అంత కోపం తెప్పించిన సంఘటన ఏదైనా వుంటుందట్నా?

మా శివారెడ్డి మాకికలేరు

జమీన్‌రైతు శివారెడ్డి మరణించారు. యాభైఏళ్ల పాటు తన పద్యాలతో జమీన్‌రైతు పాఠకులను గిలిగింతలు పెట్టి నవ్వించిన కవి కనుమరుగై పోయారు. 23వతేది రాత్రి పదిగంటల సమయంలో, లేగుంట పాడులోని స్వగృహంలో దీర్ఘకాలిక అస్వస్థతతో కన్ను మూశారాయన. దాదాపు రెండేళ్ల నుంచి మంచం పట్టి వుండినారు. కంటి చూపు మందగించింది; మతి మరపు ఆవహించింది. పెద్ద కుమారుడు హఠాత్తుగా ప్రమాదంలో మరణించడంతో, ఆ షాక్ [illegible]కోలేక పోయారు. ఇరుకు [illegible], స్వగతంలో ఏదేదో పలవరిస్తూ రెండేళ్లు గడిపేసి, మృత్యువుకు లొంగిపోయారు.

శివారెడ్డి పేరు వినని, పద్యం చదవని జమీన్‌రైతు పాఠకులుండరు. దాదాపు 15వేల పద్యాలు వ్రాశారాయన. అన్నీ జమీన్‌రైతులో మాత్రమే అచ్చయ్యాయి. మరో పత్రికకు పంపి ఎరుగరు. నలభై ఏళ్ళకు పైన నడిచిందా అనుబంధం. నెల్లూరు మాండలికంతో, చిన్న చిన్న పదాలతో, మధ్య మధ్య ఇంగ్లీషు పదాలు కలిపి, ఛలోక్తులు విసిరినట్లుగా పొట్టి పొట్టి పద్యాలు వ్రాసేవారు శివారెడ్డి. అందులో హాస్యం, వ్యంగ్యం, ఎత్తి పొడుపు విమర్శ, ప్రశంస కలగలిసి వుండేవి. వార్తలనే పద్యాల రూపంలో వ్రాసేవారు. వ్యాకరణం పట్టింపు లేదు; ఛందస్సు నియమాలు లేవు. తనదొక ప్రత్యేక శైలి. ఆ శైలిలో పద్యాలు వ్రాయడానికి ఎందరో ప్రయత్నించి బోర్లపడ్డారు. అదీ ఆయన ప్రతిభ.

శివారెడ్డి గారిది అత్యంత అభ్యుదయ మనస్తత్వం. యాభై ఏళ్ల క్రితమే వర్ణాంతర వివాహం చేసుకొని ఆదర్శం పాటించారు. బడిపంతులుగా వుంటూనే పచ్చి కాంగ్రెస్ వాదిగా బ్రతికారు. లేగుంటపాడు కామ్రేడ్లు ఆయన చేత కాంగ్రెస్ స్మరణ మాన్పించాలని ఎన్నిసార్లు ప్రయత్నించారో చెప్పనే లేము. వాళ్ల చేత తన్నులు తిన్నా, కాంగ్రెస్ భక్తి, కమ్యూనిజం పట్ల ఏవగింపు వదల లేదు.

శివారెడ్డి వంటి కవి నెల్లూరులోనే కాదు - తెలుగు భాషలోనే మరొకరు లేరు; ఆయన వలె పన్నజనం గుండెకు తగిలే రీతిలో కవిత్వం చెప్ప కల్గిన కవి మరొకరు లేరు.

శివారెడ్డి గారికి 84 ఏళ్ల వయస్సు; ముగ్గురు కుమార్తెలు, ఒక కుమారుడు వున్నారు. తాను కువేలుడైనా పిల్లలందరినీ సరస్వతీ పుత్రులుగా తీర్చిదిద్దిన సంస్కారి ఆయన. ఆయనకు మా హృదయ పూర్వక శ్రద్ధాంజలి.

పోస్టల్ సమ్మె

అసలే వారంపైనుంచి వానలకు రాకపోకలు లేక ఎక్కడి తపాలా అక్కడే నిల్చిపోయి వుంది; దానికి తోడు తపాలా, టెలిఫోన్ల సిబ్బంది సమ్మె చేస్తున్నారు. ఒక్క పోస్టాఫీసు, టెలిగ్రాఫాఫీసు పనిచేయుడం లేదు. టెలిఫోన్ చెడిపోతే రిపేరు చేసేవారు లేరు. ప్రపంచంతోనే సంబంధాలు తెగిపోయాయి నెల్లూరుతో! అధికారులు ఏమీ చేయలేక చేతులెత్తేసి వున్నారు.

మంత్రుల పర్యటనలు

రాష్ట్ర మంత్రులు ముగ్గురు - కడియం శ్రీహరి, రమేషరెడ్డి, దుర్గాప్రసాద్ జిల్లాలోని కావలి, నెల్లూరు, గూడూరు డివిజన్లను పంచుకొని సహాయక కార్యక్రమాలను పర్యవేక్షిస్తున్నారు. మేజర్ ఇరిగేషన్ మంత్రి కోడెల శివప్రసాద్ కూడా 25వతేది నెల్లూరు వచ్చారు. అధికారులు అనధి కారులతో తెగిన చెరువులు,కాల్వల నష్టాలను పరిశీలించి, మరమ్మత్తులకు సూచనలిచ్చి సాయంత్రం కడప వెళ్లారు.

సర్వోదయా లెక్చరర్‌కు డాక్టరేట్

సర్వోదయా కళాశాల గణాంక శాస్త్ర విభాగాధిపతి టి. వసంతకుమార్‌కు వెంకటేశ్వర విశ్వవిద్యాలయం డాక్టరేట్ ప్రదానం చేసింది. 'హైపర్ బోలిక్ గ్రాఫ్ ఎఫిషియెన్సీ మెజర్స్ - ఎన్ ఆపరేషన్స్ రీసెర్చ్ అప్రోచ టు మెజర్ ప్రొడక్టివిటీ ఎఫిషియన్సీ' అనే అంశంపై సమర్పించిన పరిశోధక వ్యాసానికి డాక్టరేట్ ప్రదానం చేశారు.

పెంచలయ్యకు మాతృ వియోగం

మాజీ మంత్రి పసల పెంచలయ్య తల్లి శ్రీమతి పిచ్చమ్మ (80) 19వతేది నాయుడుపేట మండలం తుమ్మూరులో మరణించారు. ఆమెకు ఇద్దరు కుమారులు, కుమార్తె ఉన్నారు. వారి కుటుంబానికి మా సానుభూతి.

మద్రాసు బస్టాండ్ కూరగాయల మార్కెట్

చిన్న బజారులోని ఎసి సుబ్బారెడ్డి కూరగాయల మార్కెట్ 1వతేది నుంచి మద్రాసు బస్టాండ్ వద్ద కొత్తగా కట్టిన మార్కెట్‌లోకి తరలి పోతుంది. పాత మార్కెట్‌లో అంగళ్లున్న ప్రతి ఒక్కరికీ లాటరీ సిస్టమ్‌లో షాపులు కేటాయించారు. పండ్ల వ్యాపారులు, పూల వ్యాపారులు తమకు అక్కడ షాపులు కేటాయించాలని కొత్త రచ్చ మొదలెట్టారు.

కాయగూరలు కాస్ట్లీ - మటన్, చికెన్ చీప్

వర్షాలకు తోటలు ధ్వంసమై, రోడ్లు బాగాలేక లారీలూ తిరగక కూరగాయల ధరలు మండి పోతున్నాయి. పుచ్చు వంకాయలు కిలో రూ.24లు; టమోటో రూ.20లు; ఉర్లగడ్డ రూ.15లు; ఆఖరకు కాకర కాయలు కూడా పద్నాలుగు రూపాయలు. మధ్య తరగతి కుటుంబీకులు మార్కెట్‌లో కాలుపెట్ట డానికే హడలి పోతున్నారు.

అయితే చికెన్, మటన్‌లు చవకగా లభిస్తున్నాయి.

నీటమునిగింది

8 పేజీ తరువాయి

వద్ద 10 మంది జల దిగ్బంధంలో చిక్కుకొన్నారు. నీళ్లు తగ్గే వరకు వారు బయటకు రాలేక పోయారు; అక్కడకు వెళ్లి వారిని వెలికి తీసుకు రావటమూ వీలు కాలేదు.

ప్రయాణీకులకు కావలి వ్యాపారుల సేవ

కావలి మండలాలలో వరద నష్టం పెద్దగా లేదు. కాని, ఉలవపాడు రైల్వే ట్రాక్ ధ్వంసం వల్ల ప్రయాణీకులే కరవాద్ధులుగా మారి కావలిలో నరకం చవిచూచారు.

రాళ్లపాడు చెరువు తెగి, ఆ నీరంతా దూకుడుగా పైన పడడంతో ఉలవపాడు దగ్గర 5 కిలోమీటర్ల పొడవున రైలు పట్టాల క్రింద మట్టి, వంతెనలు కొట్టుకు పోయాయి. పట్టాలు వూయల వలె వూగుతున్నాయి. దీనితో కావలి, గూడూరు, నెల్లూరు, ఉలవపాడు స్టేషన్లలో పలు రైళ్లు నిల్చి పోయాయి. పినాకిని ఎక్స్‌ప్రెస్ డ్రైవరు పట్టాల మీద నీళ్లు గమనించి, రైలు నిలపేశాడట. మెల్లగా వెనక్కు నడిపిద్దామని చూసేసరికి, రైలుకు వెనుకా నీళ్లు వచ్చేశాయి. ప్రాణాలరచేతిలో పట్టుకొని గడిపారు ప్రయాణీకులు.

రైలు కట్టతో పాటు, జాతీయ రహదారి నీళ్లలో మునిగి పోవడంతో

> **పోలీసులే వ్యాపారులు – పాలు 40 రూపాయలు!**
>
> *ప్రయాణీకుల బాధలు ఆసరాగా తీసుకొని కొందరు వ్యాపారులు డబ్బు చేసుకొన్నారు. లీటరు పాలు 40 రూపాయల లెక్కన అమ్మారు; ఒక్క బిస్కెట్ పాకెట్ ధర రూ.35లు పలికింది.*
>
> *ఇంకొక ప్రక్క పోలీసులూ వ్యాపారులుగా మారిపోయారు. జాతీయ రహదారిపై నిల్చిపోయిన లారీలు, బస్సులు క్రమబద్ధీకరించేందుకు వెళ్లిన పోలీసులు ఆ డ్యూటీ మానేసి వాటిలోని ప్రయాణీకులకు చిరు తిండ్లు, పాలు అధిక రేట్లకు అమ్మి సొమ్ము చేసుకున్నారు.*

ఎక్కడి వారక్కడే చిక్కుక పోయారు. రెండు వేల మంది ప్రయాణీకులు చిన్న ఉలవపాడు స్టేషన్‌లో; 3 వేల మంది వరకు కావలిలో చిక్కుక పోయారు. పినాకిని, నారాయణాద్రి, ప్యాసింజర్ రైళ్లు ఇక్కడ నిల్చిపోయాయి.

వీరికి తిండి లేదు; నీళ్లూ లేవు. పైగా ఆగకుండా కురిసే వర్షం. వారి బాధ వర్ణనాతీతం. అధికారు లెవరూ వారిని పట్టించు కోలేదు. కావలి ఎమ్మార్వో, ఆర్‌డిఓలు ఇరువురూ ఇది తమకు పట్టని విషయ మన్నట్లు ఆఫీసుల్లోనే కూర్చుండి పోయారు. కనీసం గది నుంచి బయటకు రాలేదు.

ప్రయాణీకుల బాధలు చూడలేక కావలి వస్త్ర వ్యాపారులు చిక్కుక పోయిన ప్రయాణీకు లందరినీ పిల్చి, తమ ఇళ్లలో, కళ్యాణ మండపాలలో, షాపింగ్ కాంప్లెక్స్‌లలో వసతి కల్పించి; అందరికీ భోజనాలు వండి వడ్డించారు. డాక్టర్లను పిలిపించి అవసరమైన వారికి మందులు ఇప్పించారు. వ్యాపారులు అంత ఉదార దృక్పథంతో వ్యవహరించబట్టి సరిపోయింది కాని లేకుంటే ప్రయాణీకులు ఆకలి చావులకు గురయ్యేవారు.

కావలిలో 22 చావులు

వరద మృతుల సంఖ్య కావలి డివిజన్‌లోనే అధికం. 22 మంది జలగండానికి గురైనట్లు ఆర్‌డిఓ ప్రకటించారు. 125 గ్రామాలు దెబ్బ తిన్నాయి. 90 చెరువులకు గండ్లు పడినాయి. కావలి కాలువ గట్టుపల్లి, అన్నవరం గ్రామాల దగ్గర తెగిపోయింది. ఈస్టన్ ఛానల్‌కు కూడా రెండు చోట్ల గండ్లు పడినాయి. కావలి చెరువు నిండుగా వుంది. ముసునూరు, గౌరవరం, కోడినూతల తదితర చెరువులూ కలుజాలు పారుతున్నాయి.

నష్టం అపారం

వరద వల్ల జరిగిన నష్టం అపారంగా వుంది. 15 వేల ఎకరాలలో వరి పైరు, మరొక 15 వేల ఎకరాలలో వరి నారు దెబ్బ తిన్నాయని అంచనా. వేరుసెనగ తోటలు నాశనమై పోయాయి. జిల్లా అంతా నేషనల్ హైవే నుంచి, గ్రామాలలో డొంకల వరకు రోడ్లు పాడై పోయాయి. వాటి నష్టమే పాతిక కోట్లకు పైన అంటున్నారు. దాదాపు 350 చెరువులకు గండ్లు పడ్డాయి.

50 వేల మంది వరకు పేదలను మునక నుంచి తప్పించి సహాయ శిబిరాలలో వుంచ వలసి వచ్చింది. వీరికి ఐదారు రోజులు తిండి పెట్టారు. ఇళ్లు పడిపోయిన వారికి వెయ్యి రూపాయల నగదు, 25 కిలోల బియ్యం; పాక్షికంగా ఇల్లు దెబ్బతిన్న వారికి 10 కిలోల బియ్యం ఇస్తున్నారు.

చావుల సంఖ్య 25 దాటింది. వీరి వారసులకు లక్ష లెక్కన నగదు చెల్లిస్తారు.

రైళ్లు, బస్సులు ఇప్పట్లో కదలవు

నెల్లూరు నుంచి విజయవాడ వైపు రాకపోకలు లేవు. రాత్రింబవళ్లు పనిచేస్తున్నా ఉలవపాడు దగ్గర ట్రాక్ రిపేరుకు మరొక వారం పట్టేట్లుంది. 31 తేది వరకు ఆ రూట్‌లో అన్ని రైళ్లు రద్దు చేశారు. హైదరాబాదు, కలకత్తా, ఢిల్లీలకు కొద్ది రైళ్లు మాత్రం రేణిగుంట నుంచి గుంతకల్లు మీదుగా నడుపుతున్నారు.

బస్సులు రెండు రోజుల నుంచి కావలి, వింజమూరు, దుత్తలూరు, పామూరుల మీదుగా ఒంగోలు వెళ్తున్నాయి. అది చంఢాలపు రోడ్డు. ఒళ్లు హూనం అవుతున్నది.

ఉలవపాడు దగ్గర రోడ్డు బాగు చేయడానికి మరొక వారం పడుతుందట.

సణుగుడు

4వ పేజీ తరువాయి

వంటి మేరు పర్వత వ్యక్తిత్వం కలిగిన నాయకుడికి రాజకీయ వారసురాలిగా వ్యవహరించ వలసి రావడం పార్వతమ్మ గారికి చాలా పెద్ద బాధ్యత. పోలిక పెట్టి, తేడా చూసే ప్రజలను మెప్పించడం చాలా చాలా కష్టం. ఎప్పుగా నాలుగున్నరేళ్ల కాలంలో సుబ్బరామిరెడ్డి గారు ఒంగోలులో మెరుపు తెగపడి వ్యవహరించే వారు. ఆయన రాజకీయం, ప్రజా కార్యక్రమాలు తుఫాన వేగంతో, జలపాతపు హోరుతో నడిచేవి. గండిపడిన చెరువు నుంచి దూకే నీటి ప్రవాహం వలె ఆయన నోటి నుంచి వాగ్దానాలు, పర్సు నుంచి కరెన్సీ దొంతరలు ప్రవహించేవి. ఆ రుచి మరగిన ఒంగోలు రాజకీయంలో ఆయన్ని తలపించి, మరపించడం ఎవరితరం? ఎట్లా సాధ్యం? అప్పటికీ పార్వతమ్మ గారు ఎంతో కష్టపడ్తున్నారు; అయితే, ఎంతైనా ఒరిజినల్ రంగుల చిత్రానికి, జిరాక్స్ కాపీకి వుండే తేడా, తేడాయే కదా? అదే పెద్ద సమస్య పాపమామెకు!

కాని నియోజక వర్గ జనం ఇంతటి కష్టాల్లో వున్నప్పుడే వారిని పలకరించడం ప్రజాప్రతినిధి కర్తవ్యం. కన్నీళ్లు కార్చేటప్పుడే వాటిని తుడవాలి కాని; అవి ఇంకి పోయిన తర్వాత ఓదార్పు చే రుమాలుతో పనేముంటుంది? సమస్యలెన్ని వున్నా పార్వతమ్మ గారు జన పరామర్శకు ఇప్పుడే ఆ పల్లెటూళ్లు తిరగ గల్గితే - ప్రజలు సంతోషిస్తారు.

* * *

జిల్లా పరిషత్ ఛైర్మన్ డాక్టర్ నాగభూషణమ్మ గారు సుదీర్ఘమైన జాబు వ్రాసారు. ఆమెపై అనవసరంగా నిందలు వేసి, అసభ్యకర భాషలో విమర్శిస్తున్నామట; ఒక మహిళను అవమానిస్తున్నారు మీరు అని ఆరోపించా రామె.

"ఎంతో విలువైన వైద్య వృత్తిని వదలిపెట్టి, 8 సంవత్సరాలుగా తెలుగు దేశం పార్టీకి సేవ చేస్తున్న దళిత మహిళను – అధికారులు, స్వంత పార్టీ నాయకులు కలిసి, నానా ఇబ్బందులు పెడుతుంటే అది వదిలేసి టీచర్ల బదలీలలో అవినీతి గురించి చిలవలు పలవలుగా వ్రాయడం మీకు న్యాయమా అని ప్రశ్నించా రామె. మా వ్రాతలు విమర్శల స్థాయి నుంచి దూషణల స్థాయికి దిగజారాయని నిందించారు. "మీ పత్రికపై చర్య తీసుకొనే ముందు, నా ఖండన ప్రచురించాలి" అని బెదరించా రామె.

ఈ బెదరింపుల కేమి కాని, తాను వైద్య వృత్తిని త్యాగం చేసి, పార్టీకి సేవ చేస్తున్నానని చెప్పడమే నవ్వు తెప్పిస్తున్నది. డాక్టర్ ప్రాక్టీస్ చేస్తే పది, పాతిక లెక్కన చిల్లర కూడ బెట్టుకోవాలి; రాజకీయాలలో ఒకే మొత్తంగా పదివేలు, పాతక వేలు వెట్లో పెట్టుకోవచ్చు. ఆ విద్య ఆమెకు చేతకానిదేమీ కాదని అందరికీ తెలిసిందే. చెవుల్లో పువ్వులు పెట్టుకొని వుండే వారెవరికైనా చెప్తే ఈ త్యాగాలాపన సగించినట్లు వింటారు కాని, మాకెందు కండీ చెప్పడం – కంఠశోష తప్ప!

పెన్న నీళ్లు

1 వ పేజీ తరువాయి

వాటిలోకి ఏ మేర నీరు వచ్చి వుంటుందో; ఎంత విధ్వంసం జరిగి వుంటుందో వూహించు కోవలసిందే తప్ప, స్పష్టంగా తెలుసుకొనే అవకాశం లేదు.

1852, 1874, 1903, 1909 లనాటి వరదల బీభత్సం పరిస్థితి అంతే! 1903 నాటికి తెలుగులో కొన్ని పత్రికలు వుండినాయి. వాటిలో వెతికితే ఏదైనా సమాచారం లభిస్తుందేమో మరి! 1946 నుంచి ప్రతి వరద చరిత్రా లభ్యమే! ఆనాటి వార్తలు, వివరాలు 5 పేజీలో ప్రత్యేకంగా ఇచ్చి వున్నాయి, చదవండి!

ఇప్పుడు పెన్నకు వచ్చిన వరద చాలా సాధారణమైనది. కేవలం 22.5 అడుగుల నీరు మాత్రమే పారింది పెన్న ఆనకట్టపైన. 19 తేది మధ్యాహ్నం 12 గంటలకు ప్రారంభమైన వరద 23 తేది మధ్యాహ్నం ఈ అత్యధిక నీటి మట్టం తాకింది. ఆ రోజు సాయంత్రం నుంచి తగ్గు ముఖం పట్టింది. ఆ సమయంలో పారిన నీటి పరిమాణం – 3 లక్షల 15 వేల 600 క్యూసెక్కులు; 1991లో, అంటే ఐదేళ్ల క్రితం వచ్చిన వరద కంటే ఇది తక్కువ; అప్పుడు 23.1 అడుగుల లోతులో, 3 లక్షల 38 వేల 536 క్యూసెక్కుల నీరు పారింది అంటే ఇప్పటి కంటే 23 వేల క్యూసెక్కుల ప్రవాహం అధికం.

నీట మునిగింది

1 వ పేజీ తరువాయి

[illegible]

***

[illegible]

***

[illegible]

పంచాంగమ్

ముహూర్తములు

తేది 26 శనివారము పగలు గంట 11.24లకు ధనుర్లగ్నమున గృహారంభ వివాహములకు, తేది 30 బుధ వారము రాత్రి గంట 10.20లకు మిధున లగ్నమున గృహప్రవేశ, వివాహము లకు సుముహూర్తము లున్నవి.

అక్టోబరు తిథులు

అశ్వయుజ బహుళ

తే 26 శని	పూర్ణిమ	రా.గ. 7.20 వ
తే 27 ఆది	పాడ్యమి	రా.గ. 6.21 వ
తే 28 సోమ	విదియ	తె.గ. 5.55 వ
తే 29 మంగళ	తదియ	తె.గ. 6.00 వ
తే 30 బుధ	చతుర్థి	తె.గ. 6.35 వ
తే 31 గురు	పంచమి	రా.గ. 7.45 వ
తే 1 శుక్ర	షష్ఠి	రా.గ. 9.13 వ

స్వయంపాకుల శ్రీనివాసులు, ఎం.ఎ.

వెంకటగిరిలో ప్రతివీధిలోను వెల్లువే!

[illegible]

ఉదయగిరి ఒక ద్వీపం

[illegible]

ఆత్మకూరు రోడ్లకు అధిక నష్టం

[illegible]

పెన్న ప్రవాహం

5 వ పేజీ తరువాయి

[illegible] 1946 [illegible] 1949 [illegible]

[illegible] 1954 [illegible]

[illegible]

మాటలతో ఆట - 25 సమాధానాలు

అడ్డం: [illegible]

నిలువు: [illegible]

సరైన సమాధానాలు పంపినవారు: [illegible]

విజేత: అల్లం వెంకట నారాయణ.

మాటలతో ఆట - 27

అడ్డం:

1. [illegible] (2)
2. [illegible] (2)
3. [illegible] (2)
4. [illegible] (2)
5. [illegible] (2)
6. [illegible] (2)
7. [illegible] (2)
8. [illegible] (2)
9. [illegible] (2)
10. [illegible] (2)
11. [illegible] (2)
13. [illegible] (2)
14. [illegible] (2)
15. [illegible] (2)
16. [illegible] (2)
17. [illegible] (2)
18. [illegible] (2)
19. [illegible] (2)
20. [illegible] (3)
21. [illegible] (2)
22. [illegible] (2)
23. [illegible] (2)
24. [illegible] (2)
25. [illegible] (2)
26. [illegible] (3)
28. [illegible] (2)
29. [illegible] (2)
30. [illegible] (3)
31. [illegible] (2)
32. [illegible] (2)
33. [illegible] (3)
34. [illegible]
35. [illegible] (3)
37. [illegible] (3)
38. [illegible] (2)
40. [illegible] (3)
41. [illegible] (3)
42. [illegible] (3)
43. [illegible] (3)
44. [illegible] (2)

నిలువు:

1. [illegible] (2)
2. [illegible] (2)
3. [illegible] (2)
4. [illegible] (2)
5. [illegible] (2)
6. [illegible] (2)
7. [illegible] (2)
8. [illegible] (2)
9. [illegible] (2)
10. [illegible] (2)
11. [illegible] (2)
12. [illegible] (3)
13. [illegible] (2)
14. [illegible] (2)
15. [illegible] (2)
16. [illegible] (3)
17. [illegible] (2)
18. [illegible] (2)
19. [illegible] (2)
20. [illegible] (3)
21. [illegible] (2)
22. [illegible] (2)
23. [illegible] (3)
24. [illegible] (2)
25. [illegible] (2)
26. [illegible] (3)
27. [illegible] (2)
28. [illegible] (3)
29. [illegible] (2)
30. [illegible] (3)
31. [illegible] (2)
32. [illegible] (2)
33. [illegible] (3)
34. [illegible] (3)
36. [illegible] (3)
37. [illegible] (3)
38. [illegible] (3)
39. [illegible] (3)
41. [illegible] (2)

నసీరుద్దీన్‌కు చావు బెదిరింపు

గోపి మరణం

విజయ కుమార్ గాయకుడయ్యాడు

బాలికట్టు శుభవేళ

హోమియో పుస్తకాలపై రాజశేఖర్ మక్కువ

కుప్పా సోదరుడు హీరో అయ్యాడు

ఆస్కార్‌కు భారతీయుడు

ఎగిరేపావురమా సుహాసిని

వినాశనీ ప్రళయం

— తిరుమూరు సుధాకర్ రెడ్డి

హీరోగా ఎదిగిన మరో డ్యాన్సర్

గౌతమిపై ప్రచారం

అక్కడ అమ్మాయి – ఇక్కడ అబ్బాయి

పసలేని కథకు పసందైన కథనం

చిత్ర సమీక్ష

గిద్దలూరు గోపాలరావు

ప్రథమ వర్ధంతి

మా అభివృద్ధికి కారకులు, మా ఆశాజ్యోతి

డి.సి. రామిరెడ్డిగారు

భగవత్సన్నిధికేగి సంవత్సరం నిండినది.
వారి పవిత్రాత్మకు శాంతిని ప్రసాదించాలని
భగవంతుని ప్రార్థిస్తూ,
శోకతప్త హృదయాలతో

-కుటుంబసభ్యులు

మరణం: 28.10.95

రాయి—తురాయి

* రైతు బ్రతుకుపై అల్లిన కవితలో ఎంతటి కమ్మదనం?

[illegible]

అగ్నిమిత్ర

[illegible]

జనవాణి

3 వ పేజీ తరువాయి

[illegible]

మునిసిపల్ కొళాయిల్లో నీళ్లు రావడం లేదు

[illegible]

రోడ్ల పనులు నిజాయితీగా చేయించాలి!

[illegible]

కారవ 11 పేజీలో

ఉత్తర ప్రదేశ్‌లో రాష్ట్రపతి పాలన అన్యాయం

[illegible]

బిజెపి అంటరాని పార్టీ కాదు

[illegible]

50 ఏళ్ల క్రితం

3వ పేజీ తరువాయి

[illegible]

నెల్లూరు ముచ్చట్లు

[illegible]

17వ తేది రాత్రి [illegible]

[illegible] 500 [illegible]

అవి - ఇవి

[illegible]

20 వ తేది [illegible]

పల్లెటూళ్లు

రావూరు

[illegible]

మొగళ్లూరు

[illegible]

నందిపాడు

[illegible]

పులివెందుల

[illegible]

కావలి

[illegible]

నెల్లూరు సంగతులు

4 వ పేజీ తరువాయి

పాయం అందించడంలో అధికారులు విఫలం

ధనం

...రఫిక్

ధనం కొంటుంది పెజ్జను, కొనలేదు నిద్రను
కొంటుంది తిండిని, కొనలేదు క్షుత్తును
గృహాన్ని - స్వగృహం మాత్రం కాదు
ఔషధాన్ని - ఆరోగ్యం మటుకుగాదు
సౌకర్యాలను - సంస్కృతినికాదు
వినోదాన్ని - ఆనందాన్నికాదు
మతాన్ని - ముక్తిని కాదు
నానా దేశాలకూ ప్యాసుపోర్టును-
నాకానికి మాత్రం కాదు
(అంగ్లమూలం: Logan P. Smithy)

పినాకినీ తీరాన సప్తవర్ణ పుస్తక హరివిల్లు

చేసిందేమీ లేదు

4వ పేజీ తరువాయి

షేర్‌కాలం

2 వ పేజీ తరువాయి

రాయి – రురాయి

10 వ పేజీ తరువాయి

ఆక్రమణలే టౌన్‌లో వెల్లువకు కారణం!

రాళ్ళపాడు చెరువు నీటి తాకిడికి క్రింద మట్టి రాళ్ళు కొట్టుక పోవడంతో గాలిలో వ్రేలాడుతున్న రైలు పట్టాలు

నెల్లూరు చెరువు కలుజు కాలువలన్నీ ఇరుకై పోవడంతో నీళ్లు ఇళ్లపైకి వచ్చిపడ్డాయి; డ్రైనేజి కాలువలు పూడిపోయి, పొంగి పొరాయి!

ఉలవపాడు వద్ద వరద నీటిలో మునిగి పోయిన జాతీయ రహదారి. ఈ గండ్లు పూడ్చడానికి మరొక వారంపైన పట్టేట్టుంది!

Edited, Printed and Published by N. Dolendra Prasad at Zaminryot Press. Offset Printing at Nayagara Paper Products (India) Limited, Nellore